# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 198 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 07 సెప్టెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 198 07-09-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## నేడు చంద్రగ్రహణం...
## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

**భక్తులకు 15 గంటల పాటు నిలిచిపోనున్న దర్శనం**



తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన విషయాన్ని తెలియజేసింది. చంద్రగ్రహణం కారణంగా సెప్టెంబర్ 7న (రేపు) శ్రీవారి ఆలయ ద్వారాలను దాదాపు 12 గంటల పాటు మూసివేయనున్నట్లు ప్రకటించింది. ఈ కారణంగా, భక్తులకు దాదాపు 15 గంటల

- మిగతా 2లో..



## గంగమ్మ ఒడికి..
# గణనాథుడు..

**ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం**
**హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు**
**భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం**
**భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు**
**గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు**

హైదరాబాద్ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న

మిగిలింది 2లో..



## ఐరాస సమావేశాలకు
# ప్రధాని మోడీ దూరం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. ఈ నేపథ్యంలో భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాని మోడీ హాజరు కావడం లేదు. ఆయనకు బదులు భారత విదేశాంగ

మిగిలింది 2లో..





## రాష్ట్రపతి ముర్ముతో
# ప్రధాని మోడీ భేటీ

న్యూఢిల్లీ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రధాని నరేంద్రమోడీ శనివారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. జపాన్, చైనా దేశాల పర్యటన ముగించుకుని విచ్చేసిన ప్రధాని మోడీ తన పర్యటన విశేషాలను రాష్ట్రపతితో ప్రస్తావించారు. చైనా తియాన్‌జిన్‌లో

- తరువాయి 2లో..

# 13న మరో అల్పపీడనం!

అమరావతి సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**బంగాళాఖాతంలో ఈ నెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా ఏపీ, ఒడిశా, తెలంగాణ వైపు కదిలే అవకాశముందని, దీని ప్రభావంతో ఈ నెలాఖరు వరకు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురవొచ్చని పేర్కొంది. మరోవైపు రాబోయే 4 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అమరావతి వాతావరణ విభాగం తెలిపింది.**

శుక్రవారం అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పెరిగింది. కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, గన్నవరం, బాపట్ల, కావలి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. రాబోయే బుధ, గురువారాల్లో ఉత్తర కోస్తా, రాయలసీమలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని చెప్పింది.

మరోవైపు మధ్యప్రదేశ్, రాజస్థాన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా రాజస్థాన్, గుజరాత్ వైపు కదులుతూ ఆదివారం నాటికి

మిగిలింది 2లో..



## ఏపీ లిక్కర్ కేసులో ముగ్గురికి రెగ్యులర్ బెయిల్
# మంజూరు చేసిన ఏసీబీ కోర్టు



- ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు రెగ్యులర్ బెయిల్
- పాస్‌పోర్టులు కోర్టుకు అప్పగించాలని ఆదేశం
- మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు


అమరావతి సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ31గా ఉన్న ధనుంజయ్ రెడ్డి, ఏ32గా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ఏ33గా ఉన్న బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు రెగ్యులర్

- తరువాయి 2లో..

# నారాయణ్‌పూర్‌లో ఎన్‌కౌంటర్..
## ఆరుగురు మావోయిస్టులు మృతి..!

**ఛత్తీస్‌గడ్ :** ఛత్తీస్‌గఢ్‌లో దంతెవాడ-నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకులు మతి చెందినట్లు సమాచారం. భారీ సంఖ్యలో మావోయిస్టులు మతి చెంది ఉంటారని పోలీసులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## అసెంబ్లీకి రాకపోతే
# ఉప ఎన్నికలే..

**జగన్ కు రఘురామకృష్ణరాజు హెచ్చరిక**

**ప్రతిపక్ష హెూదా కోసం జగన్ పట్టుబట్టడంపై రఘురామ విమర్శ**
**18 సీట్లు ఉంటేనే హెూదా లభిస్తుందని స్పష్టీకరణ**
**సభలకు రాకపోతే పులివెందులకు ఉప ఎన్నిక ఖాయమని హెచ్చరిక**



అమరావతి సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రతిపక్ష హెూదా దక్కలేదనే కారణంతో వైసీపీ శాసనసభ్యులు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తే, వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హెచ్చరించారు. నిబంధనల ప్రకారం అవసరమైన సంఖ్యాబలం లేకపోయినా,

మిగిలింది 2లో..



# 9న అన్నదాత పోరు

- యూరియా కొరత, రైతుల సమస్యలపై నిరసనలకు పిలుపు
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత ఆందోళనలు
- ప్రభుత్వ వైఫల్యం వల్లే ఎరువుల కొరత అన్న సజ్జల

అమరావతి సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో యూరియా కొరత, రైతాంగ సమస్యలపై కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ ఆందోళనకు సిద్ధమైంది. 'అన్నదాత పోరు' పేరిట ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పలువురు ముఖ్య నేతలతో కలిసి నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో రైతులను పూర్తిగా గాలికొదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. జగన్ హయాంలో రైతులకు అందించిన ప్రయోజనాలను ఈ ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం

మిగిలింది 2లో..

## అతి త్వరలోనే ఏపీకి
# నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా..

**సూత్రప్రాయంగా అంగీకరించిన కేంద్రం**
**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**
**జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ అంతర్జాతీయ లఘు**

పాలకొల్లు, సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రతిభ కల కళాకారులను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సీనియర్ రాజకీయ నాయకులు హరిరామ జోగయ్య నేతృత్వంలో జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ ఆధ్వర్యంలో పాలకొల్లులో జరుగుతున్న 4వ లఘు చిత్రాల పోటీల్లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందిన డైరెక్టర్ బి.గోపాల్, హాస్యభరిత చిత్రాలు నిర్మించిన దర్శకులు రేలంగి నరసింహారావును, అవార్డులు పొందిన పలువురిని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా



అభినందించారు. లఘు చలన చిత్ర పోటీలు మంచి ప్రక్రియగా మంత్రి దుర్గేష్

మిగిలింది 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## ‘షాంఘై’లో భారత్ సాధించిందేమిటి?

చైనాలోని తియాన్‌జిన్‌లో జరిగిన షాంఘై సహకార సదస్సు ప్రపంచ దేశాలను విశేషంగా ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ సదస్సు ఫోటోలు వెల్లువలా వైరల్ అయ్యాయి. అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్‌కు గట్టి సందేశం పంపడమే ఈ సదస్సు లక్ష్యం. కానీ ఈ ప్రతీకవాదానికి అతీతంగా భారత దేశానికి సంబంధించి ఏదైనా నిజమైన ప్రాముఖ్యతను కలిగి ఉందా? భారతదేశం తన లక్ష్యాలను ఏవైనా సదస్సులో ప్రస్తావించగలిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతర్జాతీయ సంస్థలు చాలా తక్కువగా పాల్గొనే సదస్సుల్లో షాంఘై ఒకటి. అమెరికా టారిఫ్‌ల షాక్‌కు గురవుతున్న భారత్‌కు ఈ పరిస్థితుల్లో అనుకూల ప్రత్యామ్నాయ అవకాశం చైనా అనిపించింది.

చైనా ఆతిథ్యంలో షాంఘై సదస్సులో భారత్ అమితాసక్తితో పాల్గొనడం భారత్‌కు ఇతర అవకాశాలు ఉన్నాయని అమెరికాకు గట్టి సందేశం ఇచ్చినట్టయింది. భారత దేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తికి పర్యాయ వేదికలుగా షాంఘై, బ్రిక్స్ సదస్సులు ఉంటున్నాయి. కొంతమందికి అవి భారత సార్వభౌమత్వాన్ని, ఆత్మాభిమానాన్ని నొక్కి చెబుతాయి. భారత దేశం రష్యా, చైనా వంటి గొప్పశక్తుల వైపు మొగ్గు చూపుతోందనే సందేశం అందిస్తోంది. భారత్ భౌగోళిక రాజకీయ, ఆర్థిక భవిష్యత్ అవసరాల దృష్ట్యా షాంఘై సదస్సు ప్రయోజనాన్ని ప్రశ్నించడానికి ఇదే సరైన సమయం. షాంఘై సదస్సు యురేసియా దేశాల కూటమి. ఇందులో రష్యా, చైనా, ఇరాన్, మధ్య ఆసియా దేశాల భాగస్వామ్యం ఉంటోంది.

ఈ కూటమిలో భారత్, పాక్ కూడా ఉన్నాయి. భారత్ వలె కాకుండా ఈ దేశాలన్నీ అప్రజాస్వామికమైనవి. మానవ హక్కులపై ప్రశ్నించే రికార్డు వీటికి ఉంది. ఇవి తమ విదేశీ విధానంలో పశ్చిమదేశాలపై వ్యతిరేకత ప్రతిబింబిస్తుంది. పశ్చిమదేశాలపై ఇవి తిరుగుబాటు సభ్యదేశాలుగా ప్రచారం పొందాయి. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ఈ మూడు దేశాలను మరింత సన్నిహితం చేశాయి. భారత్ మాత్రం పశ్చిమదేశాలకు వ్యతిరేకం కాదు కానీ, పశ్చిమేతర దేశం. ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి భారత్ చాలా కష్టపడుతోంది. అయితే షాంఘై సదస్సు తన వైఖరిలో పశ్చిమదేశాలపై వ్యతిరేకతను స్పష్టంగా చూపిస్తోంది. ప్రపంచ దేశాల వ్యవహారాల్లో అమెరికా ఆధిపత్యం పెరిగిపోతున్న కాలం లోనే ఈ షాంఘై సదస్సు ఆవిర్భవించింది.

అమెరికా విధానంలో మార్పులపై భారత్ ఆందోళన చెందుతున్నప్పటికీ, టెహ్రాన్, మాస్కో, బీజింగ్ దేశాల వారితో భారత్ సహజంగా పొత్తు పెట్టుకోలేదు. చైనా తప్ప ఈ దేశాలేవీ భారత్‌కు ప్రధాన ఆర్థిక భాగస్వాములు కావు. 2022లో ఉక్రెయిన్‌పై దాడి తరువాత రష్యా ఒక్కటే భారత్‌కు మిత్రదేశంగా నిలిచింది. భారత్ రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం ద్వారా రష్యా నుంచి మనం చమురు తీసుకుంటున్నా మొత్తం వాణిజ్యం గణాంకాలు చాలా సూక్ష్మమైనవే. యురేసియన్ ఎకనామిక్ యూనియన్‌లో భారత ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ బ్రిటన్, దక్షిణ కొరియా, వంటి ప్రధాన ఆర్థిక దేశాల స్వేచ్ఛా వాణిజ్యంతో సరిపోల్చలేం. అందువల్ల షాంఘై సహకార సదస్సు వినియోగం ఆర్థిక రంగంలో పరిమితమే. ఇది ప్రధానంగా రాజకీయ భద్రతా కూటమిగా కొనసాగుతుంది.

ఆ కోణంలో చూసినా భారత్ ఏం పొందగలుగుతుంది? భద్రతాపరంగా చైనా, పాకిస్తాన్ దేశాల నుంచే సవాళ్లను భారత్ ఎదుర్కొంటోంది. ఈ దేశాల సవాళ్లలో ఏదైనా పరిష్కరించడానికి షాంఘై సదస్సు సహకరిస్తుందా? అన్నది ప్రశ్నార్థకం. తూర్పు లద్దాఖ్ సరిహద్దు ప్రతిష్టంభన లేదా ఆపరేషన్ సిందూర్‌లో కానీ చైనా నుంచి భారత్‌కు మద్దతు లేదా సానుభూతి ఏదీ లభించడం లేదు. ప్రస్తుతం భారత్ చైనా సంబంధాలు మళ్లీ పెనవేసుకుంటున్నప్పటికీ భారత్‌కు వ్యతిరేకంగా తమ విధానాలను అనుసరించడమే చైనా, పాకిస్థాన్ లక్ష్యాలుగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నాయి. షాంఘై సదస్సు నుంచి పహల్గాం ఉగ్రదాడిపై నిరసన ప్రకటన వెలువడినప్పటికీ, అలాంటి సంయుక్త ప్రకటన పాకిస్థాన్ లోని జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి విషయంలోనూ వెలువడిన విషయం గుర్తుంచుకోవాలి.

అందువల్ల పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సదస్సులో ప్రతీకాత్మక ప్రస్తావన ఒక స్వల్ప ఎత్తుగడ మాత్రమే. ఈ సదస్సు రాజకీయంగా భారీ సంకేతాలు అందించినా, అసలు వాస్తవ విషయాల ప్రస్తావన మాత్రం కంటితుడుపుగా మిగిలాయి. పశ్చిమ దేశాల నుంచి పెట్టుబడులు రాబట్టడం, సాంకేతిక సహకారం పొందడం, వాణిజ్యాభివృద్ధి ఇవే భారతదేశ పరివర్తనకు కీలకం. ఇవి సాధించాలంటే అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలు పెంపొందించుకోవడం తప్పనిసరి. ఈ దేశాలతో షాంఘై సదస్సు సభ్యదేశాలకు పోలిక ఏమాత్రం లేదు. టారిఫ్‌ల అస్తవ్యస్త ప్రపంచంలో భారత్ ఐరోపా యూనియన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య బంధాలను వేగంగా పెంపొందించుకోవడమే ప్రత్యామ్నాయం.

అలాగే ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఆర్థిక మైత్రీ బంధాలు పటిష్టం కావలసి ఉంది. చైనాపాకిస్థాన్ సంబంధాలు మరింత గాఢంగా బలపడడం, అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో పాకిస్థాన్‌కు చోటు కల్పించడం భారత్‌కు మంచి పరిణామాలు కావు. అయినప్పటికీ అమెరికా నుంచి భారత్ దూరం కావాలనుకోవడం సరైన వ్యూహం కాదు. అలాగే భారత్ ఎదుర్కొంటున భౌగోళిక రాజకీయ, ఆర్థిక సమస్యల విషయంలో షాంఘై సదస్సు ఉపయోగపడుతుందని భావించడం ఎండమావి వంటిది. కానీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి చైనా వెళ్లడం ఉత్పాదక ప్రయోజనం కలిగించిందని భారత ప్రధాని మోడీ అభివర్ణిస్తున్నారు. కానీ మోడీ పర్యటన కొన్ని అవకాశాలను కోల్పోయిందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి.

### జిఎస్‌టి నాలుగు శ్లాబులు విధించడం

## బిజెపి నిర్ణయం కాదు : సీతారామన్

న్యూఢిల్లీ : జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన



జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ‘సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు బాగా తగ్గనున్నాయి’ అని ఆమె అన్నారు.

## గంగమ్మ ఒడికి.. గణనాథుడు

గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.

## ఐరాస సమావేశాలకు ప్రధాని మోడీ దూరం

శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. కాగా, సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బ్రెజిల్, అమెరికా, ఇజ్రాయిల్, చైనా, పాకిస్తాన్ వంటి దేశాల నేతలు సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు ప్రసంగించనున్నారు. ఈ చర్చల్లో పాల్గొనే వక్తల జాబితాను యూఎన్ గత నెల విడుదల చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడనుంది. ఇక సెప్టెంబర్ 23వ తేదీన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వరుస క్రమంలో సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోడీ ప్రసంగం ఉంటుందని యుఎన్ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగించనున్నారు. ఈ సమావేశాల సందర్భంగా ప్రధాని అమెరికాకు వెళతారని అంతా భావించారు. భారత్‌పై అమెరికా సుంకాలు విధించిన నేపథ్యంలో ఈ సమావేశాలకు మోడీ దూరంగా ఉన్నట్లు తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1వరకు జరిగిన షాంఘై సహకార సంస్థ 25 వ వార్షిక సమావేశాలకు ప్రధాని మోడీ హాజరయ్యారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో షాంఘై సహకార సంస్థ అభివృద్ధి వ్యూహం, గ్లోబల్ గవర్నెన్స్‌లో సంస్కరణలు, ఉగ్రవాద నిరోధక చర్యలు, శాంతి, భద్రత , ఆర్థిక రంగాల్లో సహకారం, సుస్థిర అభివృద్ధిపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

## 13న మరో అల్పపీడనం!

వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది.

### ఈదురుగాలులతో కూడిన వర్షం

అనకాపల్లిలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులతో వర్షం కురిసింది. కొండకోపాక జాతీయ రహదారి వద్ద ఈదురు గాలులకు చెట్టు విరిగి పడిపోయింది. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనకాపల్లి గ్రామీణ సీఐ అశోక్ కుమార్ సిబ్బందితో వచ్చి చెట్టు తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కోనసీమలోని పలు లంక గ్రామాల ప్రజలు వరదతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. 10 లంక గ్రామాల ప్రజలు గోదావరి నదీ పాయలను మరపడవల్లో దాటి రాకపోకలు సాగిస్తున్నారు.

### సంతబొమ్మాళిలో 91.7 మిల్లీమీటర్ల వర్షం

కోస్తా జిల్లాల్లో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేసింది. అయితే శ్రీకాకుళం జిల్లాలో మినహా ఎక్కడా భారీ వర్షాలు కురవలేదు. కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా సాయంత్రం 6 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళిలో 91.7, పలాసలో 79.7, టెక్కలిలో 59 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## ఏపీ లిక్కర్ కేసులో ముగ్గురికి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

బెయిల్ మంజూరు చేసింది. ఒక్కొక్కరు రూ. లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. దీంతో పాటు, ముగ్గురి పాస్‌పోర్టులను కోర్టుకు అప్పగించాలని షరతు విధించింది. మరోవైపు, ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ నెల 11వ తేదీన తిరిగి అధికారుల ఎదుట లొంగిపోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు జులై 20న మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. రెండుసార్లు రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు వాటిని తిరస్కరించింది. ఈ నేపథ్యంలో, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎంపీగా తన ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉందని ఆయన కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం మధ్యంతర బెయిల్‌కు అంగీకరించింది.

## అసెంబ్లీకి రాకపోతే ఉప ఎన్నికలే..

ప్రతిపక్ష హోదా కోసం జగన్ ఒక చంటి పిల్లాడిలా మారాం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. “అసెంబ్లీ నిబంధనల ప్రకారం 10 శాతం, అంటే కనీసం 18 స్థానాలు గెలిచిన పార్టీకే ప్రతిపక్ష హోదా లభిస్తుంది. ఈ సాధారణ విషయం తెలిసినప్పటికీ జగన్ అనవసరంగా పట్టుబడుతున్నారు” అని వ్యాఖ్యానించారు. చట్టసభలకు వరుసగా 60 రోజుల పాటు సభ్యులు గైర్హాజరైతే, వారి సభ్యత్వం వాటంతట అదే రద్దవుతుందనే నిబంధనను ఆయన గుర్తుచేశారు. తాను డిప్యూటీ స్పీకర్‌గా, వైసీపీ సభ్యులు సభా కార్యకలాపాల్లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. “వారు సభకు రాకుండా, ఉప ఎన్నికలనే కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. అదే వారి ఉద్దేశమైతే మేం చేయగలిగిందేమీ లేదు. పులివెందులకు ఉప ఎన్నిక ఖాయం” అని రఘురామకృష్ణరాజు అన్నారు. వారి నిర్ణయం వల్ల పులివెందుల వంటి నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ఆయన పరోక్షంగా సూచించారు.

## 9న అన్నదాత పోరు

ఉద్దేశపూర్వకంగానే ఎరువుల కొరతను సృష్టిస్తోందని సజ్జల ఆరోపించారు. “కొరత లేదని చెబుతూనే రైతులను క్యూ లైన్లలో గంటల తరబడి నిలబెడుతున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలు ఎరువులను అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ మాఫియాను నడిపిస్తున్నారు” అని ఆయన విమర్శించారు. తమ సమస్యలపై ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తీరుపై కూడా సజ్జల మండిపడ్డారు. “యూరియా వాడితే కేన్సర్ వస్తుందంటూ రైతులను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. సంక్షోభం సృష్టించి లబ్ధి పొందడమే చంద్రబాబుకు తెలుసు” అంటూ సజ్జల ఆరోపణలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 9న తలపెట్టిన ‘అన్నదాత పోరు’ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సజ్జలతో పాటు పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎంపీ నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా..

అభివర్ణించారు. సామాజిక దృక్పథంతో తీసిన లఘుచిత్రాలను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ సృజనాత్మక కలిగిన వారిని ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. అలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఈ రంగంలో ఔత్సాహికులు మరింత మంది రావాల్సిన అవసరం ఉందన్నారు. నాటి తరం సినిమాలు, నేటి తరం సినిమాల నిర్మాణ విషయంలో సృజనాత్మకతకు పెద్దపీట వేస్తూ విజయం సాధిస్తున్న తీరును వివరించారు. క్షేత్రస్థాయి ప్రతిభను ఒడిసిపట్టుకొని విశ్వవ్యాప్తం చేయాలన్న నిర్వాహకుల ప్రయత్నానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాటకానికి చావు లేదని ఘంటాపథంగా ఉద్ఘాటించారు. కురుక్షేత్ర నాటకం మాదిరి పద్యనాటకానికి అసలు చావే లేదన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కల్చరల్ అసోసియేషన్, కల్చరల్ ఆర్ట్స్ అని ఆంగ్లనామ ధ్యేయాలతో ఉండే పేర్లు కాకుండా స్వచ్ఛమైన తెలుగు పేరుతో ఉండే జాతీయ తెలుగు సారస్వత మండల పరిషత్ పేరు వింటే మనసు పులకరిస్తుందని అన్నారు. తెలుగు భాషపై మక్కువ ఉన్న వ్యక్తిగా ఈ పేరును పెట్టినందుకు అభినందిస్తున్నానన్నారు. కళలకు కాణాచి రాజమహేంద్రవరం అని చెబుతూ కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను, రాష్ట్ర కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అతి త్వరలోనే నంది అవార్డులు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నవంబర్ లో నంది నాటకోత్సవాలను రాజమహేంద్రవరంలో నిర్వహించనున్నామన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచ్ ను ఏపీకి ఇవ్వాలని కోరానన్నారు. ఇందుకు ఆయన సూత్రప్రాయంగా అంగీకరించినట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. అతి అతి త్వరలోనే ఏపీకి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాను తీసుకొచ్చి తీరుతామని ఘంటాపథంగా తెలిపారు. తద్వారా నాటక రంగంలోని ఔత్సాహిక కళాకరులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఏపీకి రావాల్సిన అవసరాన్ని, సినిమా పరిశ్రమ పరిణామక్రమాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్ పెట్టాలన్న హరిరామ జోగయ్య చిరకాల వాంఛను పరిగణలోకి తీసుకొని సాధ్యాసాధ్యాలను పరిశీలించి నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు కావాల్సిన ప్రభుత్వ సహకారాన్ని అందించేందుకు తాము చర్యలు తీసుకుంటామన్నారు. తెలుగు సినిమా పరిశ్రమకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఏపీ నుండే వెళ్తుందన్నారు. 40 శాతం మాత్రమే తెలంగాణ నుండి వెళ్తుందని పేర్కొన్నారు. ఎక్కువ శాతం షుటింగ్ లు ఏపీలోనే జరుగుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే ఏపీకి సినిమా పరిశ్రమ తరలిరావాలన్నారు. రాబోయే రోజుల్లో పాలకొల్లు, రాజమహేంద్రవరంలో కళారంగానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సి ఉందన్నారు. క్షీరపురిగా ఉంటూ పాలకొల్లుగా మారిన ఈ ప్రాంతం నుండి అనేక మంది లబ్ద ప్రతిష్టులు, కళాకారులు వచ్చారని మంత్రి దుర్గేష్ అన్నారు. అద్భుత ప్రకృతి సౌందర్య ప్రాంతంగా ఉన్న గోదావరిలో వేలాదిగా సినిమా షుటింగ్ లు జరిగాయని తెలిపారు. ఎంతో మంది దర్శకులు గోదావరి పరివాహక ప్రాంతాన్ని సెల్యూలాయిడ్ మీదికి తీసుకువచ్చి మరింత ప్రాచుర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. లఘు చిత్రాల్లో ప్రదర్శించిన కందుకూరి వీరేశలింగం రచించిన తెలుగు తొలి నవల రాజశేఖర చరిత్రను గురించి చెబుతూ ఆయన రాజమహేంద్రవరం వ్యక్తి అని మనవాడు, మావాడు అని పేర్కొన్నారు. రాజశేఖర చరిత్ర వంటి అద్భుత నాటక ప్రక్రియకి బీజం వేసిన వ్యక్తి గనుకే ప్రతి ఏటా ఏప్రిల్ 16న తెలుగు నాటక రంగ దినోత్సవాన్ని ఆయన పేరుతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడమే గాక అనేక మంది ప్రతిభ గల కళాకారులకు పురస్కారాలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన మంత్రి నిమ్మల రామానాయుడును నిత్య కృషీవలుడు అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. గడిచిన ఐదేళ్లలో నీటి వనరుల శాఖ అంటే నోటిదురుసు, నోటి వనరులు అనే పరిస్థితి నుండి కచ్చితమైన నిర్మాణాత్మక కార్యక్రమాలు నిర్వహించడంలో నిమ్మల అందెవేసిన చేయిగా పేరు తెచ్చుకున్నారన్నారు. నిమ్మల రామానాయుడు సీనియర్ కళాకారులు, ప్రపంచం గర్వించదగ్గ ఎన్టీఆర్ పార్టీలో సభ్యులుఅయితే తాను నవతరం నాయకుడు, గొప్ప కళాకారులు పవన్ కళ్యాణ్ పెట్టిన పార్టీలో సభ్యుడిని అని చమత్కరించారు. తాను మంత్రిగా ఉన్నానంటే అందుకు కారణం జనసేనాని పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ సందర్భంగా పలువురిని తన మాటలతో, యాంకరింగ్ తో ఆశ్చర్యచకితుల్ని చేస్తున్న సుజాత మంత్రి కందుల దుర్గేష్ ను స్టేజీ పైకి ఆహ్వానించే సందర్భంలో ఏ పని చేసినా జోష్ తో భేష్,శభాష్ అనిపించుకుంటున్నారని అన్న వ్యాఖ్యలు ఆహుతులచేత ఈలలు వేయించాయి. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహరావు, వీరశంకర్, వివిఎన్ ఆదిత్య, బీవీఎస్ రవి, సినీ గేయ రచయిత సిరాశ్రీ, ముఖ్య సమన్వయకర్తగా రాజా వన్నెంరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా డాక్టర్ కేసిరాజు రాంప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రాజేంద్రకుమార్, భవనం చినబాబు, ముత్యాల శ్రీనివాస్, వర్మ, శ్రీనివాస్ సినీ పాటల రచయిత అనంత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చంద్రగ్రహణం...
## తిరుమల శ్రీవారి ఆలయం మూసివేత

పాటు స్వామివారి దర్శన భాగ్యం ఉండదని స్పష్టం చేసింది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, సెప్టెంబర్ 7వ తేదీ సాయంత్రం 3:30 గంటల నుంచి, మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 8వ తేదీ తెల్లవారుజామున 3:00 గంటల వరకు ఆలయం మూసివేత కొనసాగుతుంది. హిందూ సంప్రదాయం ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలను మూసివేయడం ఆనవాయతీ. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆలయం మూసివేత సందర్భంగా అన్ని రకాల ఆర్జిత సేవలను, వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సిఫార్సు లేఖలపై జారీచేసే దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మార్పుల దృష్ట్యా, తిరుమలకు యాత్ర పెట్టుకున్న భక్తులు తమ ప్రయాణ ప్రణాళికలను అందుకు అనుగుణంగా మార్చుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. వీలైతే, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవడం మంచిదని సూచించింది. గ్రహణం ముగిసిన తర్వాత, సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం నుంచి ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి, దర్శనాలను యథావిధిగా పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
సెప్టెంబర్ 07,
ఆదివారం 2025



# రైతులకు అవసరమే ఎరువులు

తెలుగు రాష్ట్రం ప్రతినిధి కాకినాడ (సెప్టెంబర్ 6)

కాకినాడ జిల్లాలో ఖరిఫ్- 2025కు రైతులకు అవసరమైన ఎరువులు సక్రమంగా అందేలా చూసేందుకు మండల స్థాయి మానిటరింగ్ సమావేశము ది.06.09.2025 వ తేదిన మండల స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా భూగర్భ జలశాఖాధికారి వారి అధ్యక్షతన తహశీల్దారు వారి కార్యాలయములో జరిగినది.ఈ సమావేశములో తహసీల్దార్, ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్, సామర్లకోట పాల్గొన్నారు.మండలములో ఎరువుల సరఫరాపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందని అగ్రికల్చర్ ఆఫీసరు వివరించడం జరిగినది.గ్రామస్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, విఆర్వో, మహిళా పోలీస్ లు సహకారంతో ఎరువుల పంపిణీలో అవసరమైన డాక్యుమెంటేషన్ చేసి సక్రమంగా ఎరువులు అందే విధంగా చూడటం జరుగుతుందని, ప్రైవేట్ డీలర్ షాపు వద్ద ఒక ను నియమించి గ్రామస్థాయి ఉద్యోగిని నియమించి ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించడం జరుగుతుందని, మండల అగ్రికల్చర్ ఆఫీసరు ద్వారా మండలంలో రైతులకు ఎరువులు సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా ఎరువులు బ్లాక్ మార్కెట్ చేసినా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎరువులు రైతులకు సక్రమంగా అందే విధంగా ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం జరుగుతుందని, ఈ సమావేశములో తెలియజేయడం జరిగినది.మండల స్పెషల్ ఆఫీసర్ గారి ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ, ఎంఎ ఓ, తహసిల్దార్, ఎంపీడీవో కలిసి మల్టీ డిస్ప్లినరీ టీం ఏర్పాటు చేసి ఈ టీములు ఆకస్మిక ఫీల్డ్ తనిఖీ చేసి షాపులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, ప్రైవేటు డీలర్స్ షాపులు పీఏసిఎస్ షాపులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను తనిఖీ చేసి ఎక్కడ ఎరువులు అవసరమందో అవసరం మేరకు సరఫరా పర్యవేక్షణ చేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారు యిచ్చిన ఆదేశాలు తూచ తప్పక పాటించడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా ఈ సీజనులో ఇప్పటికే అవసరమైన ఎరువులు అన్నిరకములు కలిపి 3034 %మీం% అవసరముండగా ఇంతవరకు 90 % అనగా 2698 %మీం% రైతులకు సరఫరా చేయడం జరిగినదనియు, ఇంకను అవసరమైన 336 %మీం% ఎరువులు త్వరలో అనగా ఒకటి రెండు రోజులలో డెలివరీ అవుతుందని, ఎవరైనా యూరియాను బ్లాకు మార్కెటింగ్ లేదా అనధికారికంగా నిల్వచేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వారు, తహశీల్దారు గారు మరియు మండల స్పెషల్ ఆఫీసర్ వారు తెలియజేసారు.మండలములో ఖరిఫ్ 2025 కు రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచడం జరుగుతుందని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

## త్రిబుల్ ఐటీ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించాలి: PDSU డిమాండ్...



అమాపురం : సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రభుత్వ విద్యా సంస్థ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ నూజివీడు త్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లించి ధ్రువపత్రాలు తక్షణం అందించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం PDSU ఆధ్వర్యంలో శనివారం అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగిని కలిసి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు ఎంపీ హరీష్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోవడం వలన కోర్సు పూర్తి చేసి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించకుండా ఒక్కో విద్యార్థికి రెండు లక్షల 25 వేల రూపాయలు ఫీజు కడితేనే ధ్రువపత్రాలు అందిస్తామని త్రిబుల్ ఐటీ యాజమాన్యాలు పేద విద్యార్థులను వేధించడం అన్యాయమని ఎంపీ హరీష్ కు వివరించి ఆవేదన వ్యక్తం చేశారు ఆర్థిక స్తోమత లేక లక్షలాది రూపాయలు త్రిబుల్ ఐటీ యాజమాన్యానికి చెల్లించలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్రువపత్రాలు లేకపోవడంతో పై చదువులకు ఉద్యోగాలకు వెళ్లే అవకాశాలు కోల్పోతున్నారని హరీష్ బాలయోగికి తెలిపారు ప్రభుత్వ విద్యాసంస్థలో పేద విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధించడం దారుణమని అన్నారు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం లో త్రిబుల్ ఐటీ లో చదివి కోర్సు పూర్తి చేసిన దాదాపు 200 మంది విద్యార్థులు ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా ధ్రవపత్రాలు అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ హరీష్ ను కోరారు ఎంపీ హరీష్ బాలయోగి స్పందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విద్యార్థుల ఇబ్బందులను తీసుకువెళ్లి ధ్రవపత్రాలు వెంటనే అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో త్రిబుల్ ఐటీ విద్యార్థులు ఏ సునీత బి వర్మ తదితరులు పాల్గొన్నారు

## దళిత మాల యువకులపై జనసేన కాపు కుల అహంకారం



ఏలూరు జిల్లా,తెలుగు రాష్ట్ర ప్రతినిధి, సెప్టెంబర్ 6,

ఏలూరు జిల్లా కైకలూరు మండలం దానగుడెం దళిత మాల యువకులపై జనసేన కాపు కులానికి చెందిన కుల అహంకారంతో దళిత ఎస్సీ మాల యువకులు పై దాస్ అజయ్ బొంతుపల్లి దినేష్ లు మోటర్ సైకిల్ పై కైకలూరు బియ్యం తెచ్చు కోడానికి వెళ్తూ ఉంటే మైకులు డీజే లు పెట్టి కాపు కులం అహంకారంతో మైకులు సౌండ్ పెట్టి రోడ్డుకి అడ్డంగా డాన్సులు వేస్తున్నారు రోడ్డు మార్జిన్ లో దిగి మోటార్ సైకిల్ దళిత యువకులు అజయ్ దినేష్ లు వస్తుంటే ఎరా మాల నా కొడకా నీకు ఎంత కొమ్ములు వచ్చినయా మేము డ్యాన్స్ చేస్తుంటే సైడ్ వేసుకుని వెళ్ళిపోతున్నావ్ అని ఏడుగురు యువకులు జనసేన పార్టీ వాళ్లు వచ్చి విచక్షణ రహితంగా అజయ్ నీ కత్తితో పొడిచి రాడ్ తో తల మీద కొట్టారు ఒంటిమీద చేతుల మీద రాడుతో విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది. అడ్డుగా వచ్చిన బొంతుపల్లి దినేష్ ని అదే రాడ్డుతో తలపై కొట్టగా దినేష్ కి తల పగిలింది విచక్షణ కోల్పోయి జనసేన యువకులు రాడ్తో ఒళ్లంతా దారుణంగా కొట్టారు వీరిని ఏలూరు జనరల్ హాస్పిటల్ లో వైద్యం కోసం జాయిన్ చేశారు హాస్పిటల్లో ఉన్న దళిత యువకుల్ని పరామర్శిస్తున్న కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్, మాల మహాసేన జాతీయ అధ్యక్షుడు అలగా రవికుమార్ తదితరులు పాల్గొన్నా

వాట్సాప్ గవర్నెన్సీ మన మిత్ర ద్వారా

# 709 గవర్నమెంట్ సేవలు





చింతలపూడి సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వారి వాట్సాప్ గవర్నెన్సీ మన మిత్ర ద్వార ప్రతి ఒక్కరు ఇంటి నుండే 709 గవర్నమెంట్ సేవలు పొందే విధముగా ప్రజలు చేతిలో ప్రభుత్వ సేవలు అందిస్తున్నారు ఈ సేవలను అన్ని గ్రామ పంచాయితిలలో పంచాయితీ కార్యదర్శులు , సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్క ఇంటికి వెళ్ళి వాట్సాప్ గవర్నెన్సి సేవలు గురించి తెలియజేయాలని ప్రభుత్వ సూచనలు మేరకు గౌరవ చింతలపూడి నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ , కలెక్టరు వారి అదేశముల మేరకు లింగపాలెం మండలంలో అన్ని గ్రామ పంచాయితిలలో పంచాయితీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్ళి వాట్సాప్ గవర్నెన్సీ ద్వారా ఏవిధముగా సేవలు పొందలో వివరించట జరుగుచున్నది ఈ కార్యక్రమములో బాగంగా లింగపాలెం %ఎజూఎశీ% శ్రీమతి కె వాణి, డిప్యూటీ %ఎజూఎశీ% శ్రీమతి ఎ. సుందరి లింగపాలెం మరియు సింగగుడెం గ్రామాలను సందర్శించి మన మిత్ర వాట్సాప్ గవర్నెన్సీ సేవలు ఇంటి వద్ద నుండే ఏ విధముగా పొందాలో వివరించారు మరియు సదరు అవగాహన కార్యక్రమమును పరిశీలించారు.

## వినాయకుని నవరాత్రులు పూజలు





ఏలూరు జిల్లా ,తెలుగు రాష్ట్ర ప్రతినిధి, సెప్టెంబర్ 6,

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయకుని నవరాత్రులు పూజలు జరిపి గణ పతి నిమగ్నం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజలు జరిపి వేడుకగా నిమగ్నానికి మహిళా భక్తులు మేళ తాళాలతో డప్పులతో ఊరేగింపు తో నిమగ్న కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సరికొత్త విధానాలతో సంక్షేమ పథకాలకు నాంది పలికిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది

### ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



తెలుగు రాష్ట్రం ప్రతినిధి ఏలూరు, సెప్టెంబర్ - 6...

సరికొత్త విధానాలతో సంక్షేమ పథకాలకు నాంది పలికిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందనీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన,,, వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులోకి వచ్చిన తర్వాత ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈక్రమంలోనే గడిచిన ఏడాది కాలంలో అనేక జఠిల సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. రానున్నకాలంలో మరిన్ని ప్రజాసమస్యలకు పరిష్కారాలు చూపనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు

# ముంపు గ్రామాల్లో వైసీపీ నాయకుల పర్యటన



వి ఆర్ పురం, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):

జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ అధ్యక్షతన వైసిపి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు గమాట్లాడుతూ ఈనెల 8వ తారీఖు సోమవారం నాడు వి ఆర్ పురం మండలంలోని వరద ముంపు గ్రామాల్లో వైసీపీ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు పర్యటించనున్నారని మండల నాయకులకు, పార్టీ కార్యకర్తలకు,మండల ప్రజానీకానికి, అభిమానలకు వారు తెలియజేశారు. ఈ పర్యటనలో చింతరేవుపల్లి, పెద్ద మట్టపల్లి, రేఖపల్లి, రాజుపేట, వి ఆర్ పురం,వడ్డెగూడెం కాలనీ, వడ్డుగూడెం గ్రామాలలోని వరద బాధితులను పరామర్శించి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని, ముంపు ప్రజల తరఫున సమస్య లపై అధికార ప్రభుత్వం తో పోరాటం చేస్తారని వారన్నారు. అనంతరం రేఖపల్లిలో వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఇంటి వద్ద మూడు గంటలకు కార్యకర్తల సమావేశం ఉంటుందని ఈ కార్యక్రమానికి మండల నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి, మోడెం నరేష్, చీమల కాంతారావు, మాచర్ల వెంగళరావు, గూటలా ముత్యాల రావు, గూటాల నవీన్, మాచర్ల సురేంద్ర,నూనె రవీంద్ర, చీమల రంజిత, వరక రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి యువనేత నెలవల రాజేష్ జన్మదిన వేడుకలు



నాయుడుపేట, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేకరి):

తెలుగుదేశం పార్టీ యువనేత నెలవల రాజేష్ జన్మదిన వేడుకలు శనివారం నాయుడుపేట పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల రాజేష్ భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, టిడిపి నేత, ఎస్.జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్ కు శాలువాలు కప్పి పూలమాలలు వేసి,సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేత నెలవల రాజేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## ఓంకార్ చారిట్రబుల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### -ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ






వి ఆర్ పురం, సెప్టెంబర్ 6(తెలుగురాష్ట్రం విలేఖరి):

వి.ఆర్ పురం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన చొక్కనపల్లి,(కొత్తూరు), కల్తూనూరు తదితర గ్రామాలలో శ్రీ రామ బోట్ ద్వారా ప్రయాణం చేసి, ఓంకార్ చారిట్రబుల్ సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిర కేంద్రం ఏర్పాటు చేసి, వరద ప్రభావిత గ్రామ ప్రజలకు వైద్యం అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో సుమారుగా 158 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేయటం జరిగింది. వాటితో పాటు టానికులు, పాలు, బ్రెడ్ సంస్థ సభ్యులు చేతుల మీదుగా గ్రామ ప్రజలకు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓంకార్ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్. బి.భాలస్వామి, సి హెచ్ రాజేష్, సొసైటీ ప్రెసిడెంట్ గొంది చంద్రయ్య, ముత్యాల శ్రీను, జీడిగుప్ప ఆసుపత్రి వైద్యులు నిరంజన్ కుమార్, హేమంత్, వైద్య సిబ్బంది పి.పున్నమ్మ, పి. పట్టాభి రామారావు,ఆర్.బూబామ్మ, యస్.వెంకటలక్ష్మి, యంయల్ హెచ్ పి, యస్.వెంకటేశ్వర్లు వై.ఆనంద్, వై శ్రీలత, శివ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి కాపుల బజార్లో ఘనంగా గణేష్ విగ్రహ ఊరేగింపు

## కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు







**తెలుగు రాష్ట్రం ప్రతినిధి, ఏలూరు న్యూస్, సెప్టెంబర్ 6,**

జీలుగుమిల్లి కాపుల బజార్లో ఘనంగా నిర్వహించిన గణేష్ విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు. ఉత్సవంలో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బిజెపి నాయకులు కోలా ధర్మరాజు, కోలా లక్ష్మణ్, జనసేన నాయకులు కోలా మధు, పాలోజి దుర్గా ప్రసాద్, నారగాని నరేంద్ర, చామన శేఖర్, కొట్టే శాంతి కుమార్, అనిల్, సురేష్, రాజేష్ స్థానిక ప్రజలు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు

## -ఏపీ ఆదివాసీ జేఏసీ ఆరోపణ

**దేవీపట్నం, సెప్టెంబర్ 6(తెలుగు రాష్ట్రం విలేకరి):**



రంపచోడవరం డివిజన్ పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ఉన్నత స్థాయి విద్యా అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలో గత సంవత్సరం కాలం నుండి పలు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మరణాలు, అనారోగ్యానికి గురైన విద్యార్థులకు వైద్యం అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆశ్రమ పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాలు లేవని అనేక సమస్యలతో ఆశ్రమ పాఠశాలలు విలయ తాండవం చేస్తున్నాయన్నారు. పూర్తిస్థాయిలో ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఉద్యోగులు లేరన్నారు. కొన్ని ఆశ్రమ పాఠశాలలను గాలికి వదిలేసారని విద్యార్థులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఈ విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎక్కడైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించకుండా తూతూ మంత్రంగా కిందిస్థాయి అధికారులను సస్పెండ్ చేస్తున్నారు. తప్ప సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. తల్లిదండ్రులు ఏ భరోసాతో తమ పిల్లల్ని చదివించాలని ఆయన ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల మరణాలపై జరిగిన ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు ఏ.ఎన్.ఎం లను నియమించాలని ఖాళీగా ఉన్న వంట కుక్కు, కమాటీ, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికా టారీఫ్ పెంపుకు వ్యతిరేకంగా ఉద్యమించాలి




**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేకరి):**

భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50% పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు దానవరప్రసాద్ అన్నారు. పట్టణంలోని శేషమహల్ సెంటర్లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆక్వా ,టెక్స్టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం సుమారు రెండు వేల కోట్ల డాలర్లు విలువైన ఆక్వా ఉత్పతుల ఎగుమతి మన రాష్ట్రం నుండి జరుగుతున్నాయని చెప్పారు. ఏపీ నుంచి రొయ్యలు ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతంలోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షమంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. గార్మెంట్ ,టెక్స్టైల్స్ రంగాల్లో మన రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నారు. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులు పనులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతుందన్నారు. అమెరికా వీసాల నిబంధనలను కఠిన తరం చేయటం, కాలపరిమితిని తగ్గించడం, జరినామాలు విధించడం వంటి కారణాలతో ఉన్నత విద్యాభ్యసించిన విద్యార్థుల కలలు పేక మేడల కూలిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ట్రంప్ సర్కార్ భారత ప్రయోజనాలను సార్వభౌమత్వాన్ని దెబ్బ తీస్తున్న, కేంద్రంలోని మోదీ సర్కార్ కిమ్మనకపోవడం గర్హనీయం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదన్నారు. అమెరికా పెత్తందారులు మన దేశాన్ని అవమానిస్తున్నా మోదీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణ కపసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉదయరాజు, ప్రసాద్ కుమార్, అశ్విన్ భాష, విజయ్ రాంబాబు, నాగేశ్వరరావు, కృష్ణ, రామారావు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి



**పోలవరం, సెప్టెంబర్6 (తెలుగురాష్ట్రం విలేకరి):**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శనివారం పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు, తూర్పుగోదావరి, మన్యం జిల్లాలలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిలో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మాణాలు, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో 4434 ఎకరాల భూమి అవసరం కాగా ఇప్పటికే బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలు 2181 ఎకరాల భూమిని గుర్తించడం జరిగిందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి తమ భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి లో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో మిగిలిఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణ కు అవసరమైన భూములను గుర్తించాలని, గుర్తించిన భూములకు సంబంధించి భూసేకరణ ప్రకటనలు జారీ చేయాలన్నారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. భూములు గుర్తించిన తర్వాత ఆయా రైతులతో ఆర్డీవో, డిఎస్పి అధికారులు చర్చించి వారి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటిడిఏ పీఓ అపూర్వ భరత్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్లు, డిప్యూటీ తహాశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

వినాయక నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారంకాపుల బజారులో నిర్వహించిన గణేష్ విగ్రహ నిమగ్నం ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి ప్రతీక అని తెలిపారు. పండుగలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని యువతలో సేవా భావం, సమాజ పట్ల బాధ్యత పెరగాలని సూచించారు. ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఆలయ కమిటీ సభ్యుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బిజెపి నాయకులు కోలా ధర్మరాజు, కోలా లక్ష్మణ్, జనసేన నాయకులు కోలా మధు, పాలోజి దుర్గా ప్రసాద్, నారగాని నరేంద్ర, చామన శేఖర్, కొట్టే శాంతి కుమార్, అనిల్, సురేష్,రాజేష్ స్థానిక ప్రజలు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధునికి వీడ్కోలు

**కోరుకొండ, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



మండలంలోని పలు గ్రామాల్లో గణపతి నవరాత్రులలో భాగంగా నెలకొల్పిన గణనాధునకు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు అందించి శనివారం చివరి కావడంతో మండలంలో నిమజ్జనాల కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఆదివారం గ్రహణం కావడంతో అన్నిచోట్ల భక్తి శ్రద్ధలతో తీన్మార్ వాయిద్యాలతో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేశారు. కోరుకొండ, పశ్చిమ గోనగూడెం, కాపవరం, జంబుపట్నం, నరసాపురం, బూరుగుపూడి తదితరు గ్రామాల్లో భారీ వాహనాలపై గణనాధుని ఊరేగిస్తూ, భక్తిశ్రద్ధలతో నిమజ్జనం పూర్తి చేశారు. అనంతరం గణనాధునికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన లడ్డు ప్రసాదాన్ని భక్తులు అధిక ధరకు పాడి పలువురికి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొలిశెట్టిపై అసత్య ప్రచారం

## -మేము ఎవ్వరికీ ముడుపులు ఇవ్వలేదు ల-నష్టాలతో వ్యాపారం చేస్తున్నాం : వైన్ డీలర్స్ ఆవేదన

**తాడేపల్లిగూడెం, సెప్టెంబర్6 (తెలుగురాష్ట్రం విలేఖరి):**



ఎలాంటి అవినీతి, లంచగొండితనం, అక్రమాలకు పాల్పడకుండా నీతి, నిజాయితీలతో, నిబద్ధతతో పని చేస్తున్న నిప్పులాంటి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పై దుష్ప్రచారం చేయడం తగదని తాడేపల్లిగూడెం వైన్ డీలర్స్ అసోసియేషన్ ఖండించింది. ఇటీవల కొన్ని మాధ్యమాలు తాడేపల్లిగూడెంలో ఏదో జరిగిపోతుందంటూ, లక్షల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారంటూ లేనిపోని అభాండాలతో తప్పుడు కథనాలను ప్రసారం చేయడాన్ని వారంతా తీవ్రంగా ఖండించారు. మద్యం వ్యాపారులుగా తాము ఎవ్వరికీ ఏ ఒక్క రూపాయి కూడా ముడుపులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. నష్టాలను భరిస్తూ వ్యాపారాన్ని నెట్టుకొస్తున్నామన్నారు. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో తామంతా ఉంటే మేమేదో ఎమ్మెల్యేకు ముడుపులు ఇచ్చామని, ఆయన మా దగ్గర వసూళ్లు చేస్తున్నారని అవాస్తవాలను ప్రసారం చేయడం చాలా దారుణమైన విషయమని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో తామంతా భయపడి వ్యాపారాలకు దూరంగా ఉన్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నో ఆశలతో ఆస్తులు తాకట్టు పెట్టి మద్యం వ్యాపారం లోకి వచ్చామన్నారు. అయితే ప్రభుత్వం కొన్ని షరతులతో 20 శాతం కమిషన్ అని జీవోలో పేర్కొందని, తామంతా అది గమనించకుండా వ్యాపారం చేయడానికి ముందుకు వచ్చామన్నారు. మొదట్లో 9.5 శాతం కమిషన్ మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందని, ఆ తర్వాత నష్టాలు భరించలేకపోతున్నాం, కమిషన్ పెంచాలని కోరడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మరొక 5 శాతం కమిషన్ ను పెంచిందన్నారు. అయినప్పటికీ అన్ని రకాల బ్రాండ్ల మీద 14.5 శాతం కమీషన్ అమలు కావడం లేదని వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు తెలియజేశారు. ఎక్కువగా అమ్ముడయ్యే బ్రాండ్లకు తక్కువ కమిషన్, తక్కువగా అమ్ముడయ్యే బ్రాండ్ల మీద ఎక్కువ కమిషన్ పెట్టడంతో తామంతా తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రన్నింగ్ క్యాపిటల్, షాపులు మెయింటినెన్స్ చాలా కష్టతరం అయిపోతుంది అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కంగారు పడకండి, జాగ్రత్తగా చేసుకోండి అంటూ తమకు మనోధైర్యాన్ని కల్పించి ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్న రోజుల్లో తమకు న్యాయం చేస్తారని నమ్మకంతో ఉన్నామన్నారు. గత ఏడాది కాలంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఏనాడు కూడా పిలిచి ఒక రూపాయి అడిగింది లేదన్నారు. అలాగే తాము కూడా ఎమ్మెల్యే కి గాని, వేరే ఎవరికీ కానీ ఒక రూపాయి కూడా ఇచ్చింది లేదని వైన్ డీలర్స్ స్పష్టం చేశారు. వైకాపా ప్రభుత్వం హయంలో ఐదేళ్ల పాటు తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం అవినీతితో భ్రష్టు పట్టిపోయింది అన్నారు. అలాంటిది బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచాక ఎటువంటి అవినీతి లేదని, నీతివంతమైన పరిపాలన కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ఎంతో వేగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముందుకు తీసుకు వెళు తున్నారన్నారు. ప్రభుత్వంలో నిధులు లేకపోయినా దాతలను ప్రోత్సహించి విరాళాలు సేకరించి పెండింగ్ ప్రాజెక్టులను కూడా ఎమ్మెల్యే శ్రీనివాస్ పూర్తి చేస్తున్నారన్నారు. స్విమ్మింగ్ పూలు, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ అభివృద్ధి పనులతో పాటు క్రికెట్ స్టేడియం, రైతు బజార్, టౌన్ హాల్ వంటి అభివృద్ధి పనులు చేయడానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పటిష్టమైన ప్రణాళికలతో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు అన్నారు. అటువంటి ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణలతో అవాస్తవాలు ప్రచారం చేయడం తగదని వైన్ డీలర్స్ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు కిలపర్తి వెంకట్రావు, బడుగు వెంకటేశ్వరరావు (పెద్ద), నున్న ఆనంద్, పంతం శేఖర్, మారిశెట్టి పోతురాజు, ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి, బండారు వెంకటరావు, నరాలశెట్టి సంతోష్, చిటకన రామకృష్ణ, సిద్ధా వీర్రాజు, మిద్దె ఆదినారాయణ, చిరంజీవి, ఆచారి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వైఫల్యంతోనే రైతులకు యూరియా కష్టాలు



**పోలవరం, సెప్టెంబర్ 6 (తెలుగు రాష్ట్రం విలేకరి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యంతోనే రైతులకు యూరియ ఎరువుల కష్టాలు ఏర్పడ్డాయని పోలవరం మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బుగ్గ మురళి అన్నారు. స్థానిక రైతులతో పోలవరం పంచాయతీ ఆవరణలో కలసి నిరసన వ్యక్తం చేశారు. మండలంలో రైతులకు ఏరియా దొరకక అవస్థలు పడుతున్నారని పట్టించుకునే నాధుడే లేదని విమర్శించారు. యూరియా కొత్త పెంచి రైతులు జీవితాలతో చలగాటమాడుతుందని విమర్శలు చేశారు. కూటమి పాలన ఒక సంవత్సరం పూర్తి కాకముందే ఆ రైతుల కన్నీటి కష్టాలకు కారణమైందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్లో చిన్న కారు సన్న కారు రైతులు వరి నాట్లువేయగా ఇప్పుడు పంట ఎదిగే సమయంలో యూరియా అవసరం ఉందని యూరియాతో పాటు నత్రజని వేయకపోతే వరి నాట్లు కుళ్ళిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సేవా కేంద్రం వద్ద యూరియా కోసం క్యూలో నిలబడి ఉదయం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉండి నిరాశతో వెనకకు వెళుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇస్తానన్న హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిదని అన్నారు. రాష్ట్రంలో యూరియ కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియ కొరతతో రాష్ట్రంలో రైతుల పరిస్థితి, అగమ్య గోచరంగా మారిందని, ఆయన అన్నారు. యూరియ కొరత సమస్యను పరిష్కరించాలని, రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# శ్యామల వెంకటరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం



**చింతూరు, సెప్టెంబర్ 6(తెలుగురాష్ట్రం విలేకరి):** చింతూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్యామల వెంకటరెడ్డి భవనంలో శ్యామల వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా శ్యామల వెంకటరెడ్డి చిత్రపటానికి ఎంపిటిసి వేక రాజ్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు పెద్ద రాములు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి వేక రాజ్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 29 సంవత్సరాలు అవుతున్న కూడా శ్యామల వెంకట్ రెడ్డి గారు అందరి ముందు ఉన్నట్టే అనిపిస్తుంది.నరహంతకుల హిట్ లిస్టులో ఉంటూనే, అత్యంత ధైర్య సాహసాలతో మన్యంలో ఎర్రజెండాను, పేదల ఉద్యమాన్ని సమున్నతంగా నిలబెట్టావు. 1985 లో హత్యకు గురైన భీష్మారావు, చంద్రరావు గార్ల మరణం వల్ల ఉద్యమానికి లోటు రాకుండా ఉండటానికి పూర్తికాలం విప్లవకారుడుగా వచ్చేశావు. చిన్నల్లో చిన్నవి, పెద్దల్లో పెద్దవి, అందరినీ కలగలుపుకుపోయిన దీశాలివి. మాకు అత్యంత సన్నిహితుడివి. మీతో నిర్మాణ, రాజకీయ, సైద్ధాంతిక అంశాలపై, ప్రజలు – ఆదివాసీలు సమస్యలపై సుదీర్ఘ చర్చలు, వాదోపవాదాలు, ఉద్యమాల రూపకల్పన చేసిన రోజులు, ఇంకా కళ్ళముందు కనపడుతున్నాయి. రైతు ఉద్యమ మిలిటెంట్ నాయకుడివైనా – వ్యవసాయ కార్మికుల పోరాటాలకు మరియు నిర్బంధం వచ్చినప్పుడు కూడా కొండంత అండగా నిలబెట్టావు. పట్టణంలో కూడా పార్టీ విస్తరణ కోసం మీ అండ తోడ్పడి0దని అన్నారు. ఈ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, పి.సుబ్బారావు, కారం మనోజ్, తెప్పల లక్ష్మయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డు వేలంలో పాల్గొన్న భక్తులు



**ముమ్మిడివరం, సెప్టెంబర్ 6 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండలంలో అన్ని గ్రామాల్లోనూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం లడ్డూల వేలంపాట జరిగాయి. భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఉత్సాహభరితంగా వేలంపాటలు పాల్గొని వేలాది రూపాయలు వెచ్చించి దేవుని ప్రసాదమైన లడ్డులనూ పాడుకోవడంలో ఎంతో ఉత్సాహం చూపించారు. కొత్తలంక గ్రామంలో కాపుల వీధి శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా 11 వ రోజు స్వామివారి నిమజ్జనం మరియు లడ్డు వేలం పాట జరిగింది. ఈ వేలం పాటలో పెద్దిరెడ్డి నాగు అనే భక్తుడు ఒక లక్షా రూపాయలకు వేలంపాటలో స్వామివారి లడ్డుని పొందగా, చిన్న లడ్డును అరవై వేల రూపాయలకు జైయను వెంకట లక్ష్మణరావు అనే భక్తుడు వేలం పాట పడుకుని చిన్న లడ్డును దక్కించుకున్నాడు. ఈ లడ్డు వేలంపాటి కార్యక్రమంలో కొత్తలంక గ్రామ పెద్దలు వంగా బాబులు, తొలేటి రాంబాబు, గేదెల రఘునాథ్ బాబా, జంగారెడ్డి రమేష్, గొర్రెల వాసులతో పాటు పలువురు పెద్దలు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొని అనంతరం గజనాధుని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

# నిస్వార్థంగా పార్టీలో పని చేయండి.. పదవి దానంతట అదే వస్తుంది

## -చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, సెప్టెంబర్ 6(తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన పల్లి శ్రీను శనివారం చింతలపూడి ఎమ్మెల్యేని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థంగా పని చేస్తే ఎప్పటికైనా పార్టీ గుర్తింపు వస్తుందని, తద్వారా నామినేటెడ్ పదవులు వరిస్తాయి అని అన్నారు. పదవి వచ్చినవారు భాద్యత గా పని చేయండని సూచించారు. ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఇంతటి మంచి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నాకెంతో ఇష్టమైన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల నాయకులు అసిలేటి అజయ్, బుల్ల రవి, బుల్ల నారాయణ, శ్రీకాకొల్లు రమేష్, పొదిల శౌరి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



**కూనవరం, సెప్టెంబర్ 6(తెలుగురాష్ట్రం విలేఖరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం గ్రామం నందు గిన్నెల బజార్లో గోదావరి వరద ముంపుకు గురైన కుటుంబాలకు కృష్ణార్జున ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూరగాయలు, పప్పు, నూనె ప్యాకెట్స్ మొదలైన నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ తన సొంత డబ్బులతోటి ఇలా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడైన కాకునూరి కృష్ణార్జునరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో'నోముల శ్రీనివాసరావు, బాగుల శ్రీనివాసరావు, గోళ్ళ వెంకన్న మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ

## -ఎమ్మెల్యే మిరియాల శిరీష



**ఎటపాక, సెప్టెంబర్ 6 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష నిర్ధారణ పరికరాలు ఉన్నప్పటికీ లో వోల్టేజ్ కరెంట్ సమస్య వల్ల అవి సరిగా పని చేయట్లేదని, లో వోల్టేజ్ కరెంటు సమస్య పరిష్కరించాలని లక్ష్మీపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కణితి మధు, ఉండేటి రమేష్, ఎమ్మెల్యే మిర్యాల శిరీషకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే అర్జీ స్వీకరించి తక్షణమే సమస్య పరిష్కారానికి సంబంధిత ఎటపాక మండల విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు వెంటనే స్పందించి మండల ఏఈ సంబంధిత లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కణితి మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, ఉండేటి ఎంకన్న, పనితి భూపతి రావు, లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ " సభకు కో కోర్డినేటర్‌గా అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం :సెప్టెంబర్ 06(తెలుగురాష్ట్రం ప్రతినిధి ):** టీడీపి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన “” సూపర్ సిక్స్ “” పథకాలు సూపర్ హిట్ “” అయిన సందర్బంగా అనంతపురం జిల్లా అనంతపురం లో జరిగే “””” సూపర్ సిక్స్ – సూపర్ హిట్ “” సభ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభ సూపర్ హిట్ కోసం “” ధర్మవరం నియోజకవర్గం నకు కో కోర్డినేటర్ గా అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ను నియమించినారు.

# పేరూరులో నూతన డిగ్రీ కళాశాల పనులు వేగవంతం..

## -కళాశాల రహదారి నిర్మాణం లో ఎమ్మెల్యే చొరవ...





**అమలాపురం : సెప్టెంబర్ 06(తెలుగురాష్ట్రం ప్రతినిధి ):** అమలాపురంలో పేద విద్యార్థుల కోసం అందుబాటులో తెచ్చిన డిగ్రీ కళాశాల నాలుగు రోజులు క్రితం ప్రారంభం అయ్యింది. పేరూరు హై స్కూల్ వద్ద రెండు కోట్లతో డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దూకుడు పెంచారు. దానికి సంబందించిన నిధులు సాధించారు. రెండు నెలల్లో శాశ్వత భవనాల శంకుస్థాపన కు శాసన సభ్యులు ప్రణాళిక చేస్తున్నారు. హై వే కు అనుకుని వున్న స్కూల్ రహదారి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. 20 రూమ్స్ తొలి విడత నిర్మాణం చేస్తారు.ప్రస్తుతం హైవే అనుకోని ఉన్న స్థలం నుండి కళాశాల కు వెళ్లే రహదారి కి తాత్కాలిక డిగ్రీ కళాశాల ముఖాద్వారాన్ని ఏర్పాటు చేశారు.

## జిల్లాలో మైనర్ ఇరిగేషన్ చెరువులు మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం పనులపై ప్రతిపాదనలు

# ఈ నెలాఖరులోగా రూపొందించాలి

## ఇరిగేషన్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం

**తెలుగు రాష్ట్రం, ప్రతినిధి ఏలూరు న్యూస్, సెప్టెంబరు 6,**



జిల్లాలో ఉన్న 1513 మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాలపై ప్రతిపాదనలను ఈ నెలాఖరు లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ నుండి శనివారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, భూగర్భ జలాల పెంపు, సాగు, త్రాగునీటి చెరువుల నింపేందుకు చర్యలు, తదితర అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించి మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం (%===%) పనులకు సంబంధించి ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం చేయవలసిన మైనర్ ఇరిగేషన్ చెరువులను ముందుగా గుర్తించి, వారికి చేపట్టవలసిన పనులపై ప్రతిపాదనలు రూపొందించి జిల్లా కమిటీ కి సమర్పించి ఆమోదం పొందిన తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాల్సి ఉంటుందన్నారు. మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం పనుల ప్రతిపాదనలపై రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలకు సంబంధించి జిల్లా భూగర్భ జలాల వివరాలతో కూడిన ప్రతీ నెల బులిటెన్ రూపొందించాలన్నారు. రానున్న వారంలో 208 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ , పునర్నిమాణం (%===%) పనులకు సంబంధించి ప్రతిపాదనలను సమర్పించాలని, 500 సాగు, త్రాగునీటి చెరువుల ఫిల్లింగ్ నకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరిగేలా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇది సరికొత్త 2.0 ప్రపంచం

ఒక నిశ్శబ్ద విప్లవం చాప కింద నీరులా వస్తోంది. అది యుద్ధ భేరీలు మోగించదు. విజయ పతాకాలు ఎగరేయదు. కంటికి కనిపించని, ఊహకు అందని ఉప్పెనలా ఖండాలను ముంచెత్తుతూ వస్తోంది. విధ్వంసం దానికి కొలమానం కాదు. అది సకల సాంకేతికతల మహా కలయిక! ఆలోచనా పరులు, కార్యశీలురు ఆ 'వరల్డ్ 2.0'కి ఊపిరులూదుతున్నారు.



### కొత్త ప్రపంచ సమతుల్యత

కోవిడ్ విలయంలో దెబ్బతిన్న ప్రపంచ వాణిజ్య వ్యవస్థను గాడిన పెట్టే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ప్రపంచ దేశాల మధ్య కొరవడిన వాణిజ్య సమతుల్యతను తిరిగి తెచ్చే ఈ ప్రయత్నా లకు పరస్పర అవసరాలే చోదక శక్తి. డాలరు బలహీన పడటం ప్రపంచం కోలుకుంటోందనడానికి గట్టి సంకేతం. అంతర్జాతీయ వాణిజ్యం మీద అతిగా ఆధారపడకుండా డాలరును బలహీన పరచడం మంచిదే. ఈ పరిణామం వల్ల సరుకుల వాణిజ్యంలో స్థిరత్వం, అంతర్జాతీయ వడ్డీరేట్లలో సారూప్యత నెలకొంటాయి.

సాంకేతికతల మీద మార్కెట్ల విశ్వాసం ఆ యా కంపెనీల విలువల్లో ప్రతిబింబిస్తోంది. ఎన్‌విడియా మార్కెట్ విలువ 4 లక్షల కోట్ల డాలర్లకు చేరువైంది. దీన్ని ఆ కంపెనీ వ్యక్తిగత విజయంగా చూడకూడదు. ఏఐ ఆధారిత నూతన వ్యవస్థ వేరూనుకుంటోందనడానికి నిదర్శనం. అమెజాన్, యాపిల్, ఇంకా ఇతర కంపెనీల వృద్ధి వాటికి మాత్రమే పరిమితం కాదు. ఒక బృహత్ పరిణామంలో భాగంగా ఈ మార్పును గుర్తించాలి.

### సాంకేతికతల మహా కలయిక

టెక్నాలజీల ముందడుగు కీలక ఘట్టానికి చేరింది. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, అటానమస్ సిస్టమ్స్... ఇవేవీ ఇకమీదట వేటికవి కావు. అన్నీ కలసిపోయి ఒకే ఒక్కటిగా ఆవిర్భ విస్తున్నాయి. ఈ మహా కలయిక మానవ పురోభివృద్ధికి స్వయంచోదిత ఇంజిన్ కాబోతుంది. ఇది నూతన ఆవిష్కరణలను వేగవంతం చేస్తుంది. వ్యయాలను తగ్గిస్తుంది. అందుబాటులో ఉంటుంది.

ఆరోగ్య విప్లవం మరింత ప్రముఖంగా ఉంటుంది. నూతన ఔషధాలను విజయవంతంగా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడానికి ఇప్పుడు దశాబ్దాలు పడుతుండగా, ఇకపై నెలల్లోనే డ్రగ్ డిస్కవరీ జరుగుతుంది. డయాగ్నస్టిక్స్ లో ఏఐ ప్రవేశించి వ్యాధులను తొట్ట తొలి దశలోనో ఇంకా ముందుగానో నిర్ధారించడం సాధ్యపడుతుంది. 24 గంటలూ దేహాన్ని అంటిపెట్టుకుని ఉంటూ మన ఆరోగ్య మార్పుల్ని నిరంతరం పర్యవేక్షించే పరికరాలు వస్తున్నాయి. వ్యాధి నిర్మూలన నుంచి వ్యాధి నివారణ యుగంలోకి అడుగు పెడు తున్నాము. దీర్ఘాయుష్షు ఇంకెంతో కాలం కొంతమందికే సొంతం కాదు. అది అందరికీ అందించాల్సిన ప్రభుత్వ లక్ష్యం అవుతుంది.

### రూపురేఖలు మారుతున్న విద్యా రంగం

చదువును డిగ్రీలతో కొలిచే రోజులు పోతున్నాయి. పట్టాలకంటే ప్రాసంగికతే ప్రధానం అవుతుంది. వ్యక్తిగత ప్రధానమైన, నైపుణ్యాల ఆధారితమైన విధానం దాన్ని ఆక్రమిస్తుంది. ఏఐ ట్యూటర్లు, వర్చువల్ క్లాస్ రూములు, డిజిటల్ ల్యాబ్‌లు వచ్చాయి. చదువుకు పట్టే సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ విద్యా విప్లవం 'వరల్డ్ 2.0'కు పునాది అవుతుంది.

### వ్యర్థాల సద్వినియోగం

ఇప్పుడు వ్యర్థాలను ముడిసరుకుగా వాడుతున్నారు. కర్బన కాలుష్య వాయువులను పీల్చుకుని నిల్వ చేసే ఇటుకల తయారీ, నాచు ఆధారిత ప్యాకేజింగ్ మెటీరియల్ ఉత్పత్తి, మునిసిపల్ మురుగును, పంటల వ్యర్థాలను హైడ్రోజన్‌గా మార్చి దాంతో విమాన ఇంధనం తయారీ... ఇలా ఎన్నో టెక్నాలజీలు అభివృద్ధి అయ్యాయి. చెత్త కూడా సంపదగా మారింది. ఈ మార్పులోప్రపంచ శాంతి బీజాలు ఉన్నాయి.

### సంపదతోనే ప్రపంచ భద్రత

సంపదతోనే శాంతి అనేది కొత్త మంత్రం కాబోతోంది. డేటా, ఇంధనం, స్వచ్ఛమైన గాలి, వైద్యం, అవకాశాలు... ఇవి అన్ని దేశా లకూ అందుబాటులో ఉండేట్లయితే ఇక దేనికోసం పోరాడాలి? భౌతిక ఆధిపత్యం స్థానే డిజిటల్ సార్వభౌమత్వం రాజ్యమేలే రోజుల్లో, ప్రాదేశిక ఆక్రమణ ఆర్థిక పరంగా అవివేకం అవుతుంది. ఆధార్, యూపీఐ, డిజీ లాకర్, ఓఎన్‌డీసీ లాంటివాటితో కూడిన ఇండియా డీపీఐ (డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) నమూనా సమ్మిళిత విధానాలు భద్రతకు ఎలా బాటలు వేయగలవో రుజువు చేస్తున్నాయి. ప్రపంచం ఈ నిశ్శబ్ద పరివర్తనను గమనిస్తోంది.

### వరల్డ్ 2.0 తాత్విక చింతన

సమృద్ధి పెరిగే కొద్దీ హింస క్షీణిస్తుంది. పరమార్థం తెలుసు కోవడం మీద ప్రజలు తిరిగి దృష్టి పెడతారు. పనిలో ప్రయోజనం, రాజకీయాల్లో నిజాయతీ, ఆవిష్కరణల్లో నైతికత, సంస్థల్లో పారదర్శ కత ఉండాలని డిమాండ్ చేస్తారు. వారి దృక్పథం మరింతగా అంత ర్జాతీయతను సంతరించుకుంటుంది. వారి కార్యకలాపాలు సరిహ ద్దులను అధిగమిస్తాయి. అమెజాన్ రెయిన్ ఫారెస్టుల నుంచి ఆర్కి టిక్ మంచు నదుల వరకు అన్ని ప్రాంతాల గురించీ ఆలోచిస్తారు. సైన్సును స్పిరిట్‌తో, టెక్నాలజీని హ్యూమానిటీతో అనుసంధానిస్తారు.

### శాంతి సాధన కోసం ఆపరేటింగ్ సిస్టం

వరల్డ్ 2.0 ఆవిర్భవిస్తున్న తరుణంలో దాన్ని దాని మానానికి వదిలేయకూడదు. సుస్థిర శాంతి కోసం ఒక ఆపరేటింగ్ సిస్టమ్‌ను డిజైన్ చేసుకోవాలి. పర్యావరణ సాంకేతికత, వ్యవసాయ సాంకేతి కత, విద్యా సాంకేతికత, వైద్య సాంకేతికతలు అన్నీ పరస్పరం సహ కరించుకునేలా టెక్నాలజీ కన్వర్జెన్స్ ప్లాట్‌ఫారాలు రూపొందించు కోవాలి. ఏఐ నైతిక విలువలకు, అంతర్జాతీయ ప్రమాణాలకు లోబడి ఉండే డిజిటల్ పబ్లిక్ గూడ్స్ తయారు చేసుకోవాలి.

అయితే ఈ వరల్డ్ 2.0 ఎలాంటి ఒప్పందం కోసం నిరీక్షించడం లేదు. లక్షల కోట్ల ఎంపికలు, వందల కోట్ల చర్యలు, లక్షల ఆవిష్కర ణల ద్వారా అది ఆవిర్భవిస్తోంది. ఓ కొత్త యుగం కళ్లు తెరుస్తోంది. అక్కడ శాంతి అంటే ఏమిటి? శ్రేయస్సు, సమ్మిళితం, అవకాశం, ఉమ్మడి సారథ్యం ఇవన్నీ నెలకొని ఉండటమే! అంతే కానీ, యుద్ధం లేకపోవడం మాత్రమే శాంతి కాదు. వరల్డ్ 2.0 ఇప్పుడు మనముందుంది. దాన్ని స్వాగతిద్దాం.

## 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య నాయుడు

విజయవాడ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




చదువు, ఉద్యోగాలను మాతృభాషతో అనుసంధానం చేసే దిశగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు కదలాలని, అప్పుడే ఇంగ్లీషుపై వ్యామోహం పోతుందని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తద్వారా మన మాతృభాషను పరిరక్షించుకుని, ముందుతరాలకు సగర్వంగా అందించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆచార్య తూమాటి దొణప్ప 30వ వర్ధంతి సందర్భంగా శనివారం విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో 'విశిష్ట తెలుగు దిగ్దర్శనం' పుస్తకాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ పుస్తక రూపకర్త లైన చెన్నపురి తెలుగు అకాడమీ సభ్యులు తూమాటి సంజీవరావు, తిరునగరి భాస్కర్‌తో పాటు పుస్తకంలోని వ్యాసాలు అందించిన రచయితలకు అభినందనలు తెలిపారు. మన జీవన విధానంలో మాతృభాష ఆయువుపట్టు అని తెలుగు సంప్రదాయాలను పునరుజ్జీవం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జానపద సాహిత్యం మొదలుకుని, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి తదితర విభాగాల్లో ఆచార్య దొణప్ప చేసిన కృషి మహోన్నతమైందని, సాహితీ సవ్యసాచిగా, సాహితీ కృషీవలుడిగా పేరు పొందారన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉపకులపతిగా దొణప్పని నియమించిన సందర్భంలో తాను అప్పటి సీఎం ఎన్టీఆర్‌ను ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని అభినందించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది మహనీయుల కృషి ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన హోదా ఇచ్చినా, తెలుగు వెలుగులు భావితరాలకు అందకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన తెలుగు హోదా ఫలాలు భవిష్యత్ తరాలకు అందేందుకు తెలుగు వారంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సెప్టెంబర్ 9న డా. ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

**ల్ని రాష్ట్ర గవర్నర్ మరియు యూనివర్శిటీ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన స్నాతకోత్సవం**

**ల్ని చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ**

**లి- డాక్టర్ పి. చంద్రశేఖర్, ఉపకులపతి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం**

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27వ మరియు 28 వ స్నాతకోత్సవం సెప్టెంబర్ 9 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ తెలియజేశారు. శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ (%ఎశీఅశీతీఱం ఋబఱ%) కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ %డ% చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించనున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.




## 5 ఏళ్లలో 50వేల మందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తాం

### మంత్రి నారా లోకేశ్

విజయవాడ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేల మందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామనని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను లోకేశ్ అభినందించారు. 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

### మంత్రి నారాయణ

విజయవాడ సెప్టెంబర్ 06 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కర్నూలు శివారులోని శనివారం టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా, అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించామన్నారు. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించిందన్నారు. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించిందని తెలిపారు. రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ప్రజల నుంచి వచ్చే పన్నులు అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయన్నారు. అయినప్పటికీ అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించామని, కర్నూలులో పదివేల టిడ్కో గృహాలతో చేపట్టిన టౌన్‌షిప్‌ను గత పాలకులు ఆపేశారుని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రం మొత్తం 163 టౌన్‌షిప్‌ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని, కర్నూలు నగరంలో ఆక్రమణలకు గురైన పార్కు స్థలాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని, జగన్నాథ గట్టు పై ఉన్న హౌసింగ్ కాలనీని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారని, త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుందని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యేల బొగ్గుల దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపం.. 2 గంటలు ఆకాశంలోనే విమానం




కొచ్చి: అబుదాబికి బయలుదేరిన ఇండిగో విమానం సాంకేతిక సమస్య తలెత్తడంతో శనివారం తెల్లవారుజామున కొచ్చికి తిరిగొచ్చింది. అది కూడా రెండు గంటలపాటు ఆకాశంలో ఉన్నాక అని ఫ్లయిట్ ఆపరేటర్ తెలిపారు. ఆ విమానంలో 180 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. ఫ్లయిట్ 6ఈ1403 (సిఒకెఎయుహెచ్) శుక్రవారం రాత్రి 11.10కి బయలుదేరింది. కానీ సాంకేతిక సమస్య తలెత్తడంతో శనివారం తెల్లవారు జామున 1.44 గంటలకు తిరిగొచ్చేసిందని అభిజ్ఞవర్గాలు పిటిఐ వార్తా సంస్థకు తెలిపాయి. కాగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్లు ఇండిగో విమాన సంస్థ తెలిపింది.

## జైలు నుంచి పారిపోయిన ఖైదీలను ఒక్కరోజులో పట్టేశారు..




అనకాపల్లి: చోడవరంలోని సబ్ జైలు నుంచి ఇద్దరు ఖైదీలు శుక్రవారం పారిపోయిన విషయం తెలిసిందే. జైలు నుంచి తప్పించుకుపోయిన వాళ్లని ఒక్కరోజు తిరగకుండానే మళ్లీ అరెస్ట్ చేశారు. మాడుగుల చోరీ కేసులో రిమాండ్‌లో ఉన్న బెజవాడ రాము అనే ఖైదీ హెడ్ వార్డర్ వీర రాజు తలపై సుత్తితో దాడి చేశాడు. ఆ తర్వాత పించన్ డబ్బు కాజేసిన కేసులో రిమాండ్‌లో ఉన్న పంచాయతీరాజ్ మాజీ కార్యదర్శి నక్కా రవి కుమార్ రాజు నుంచి తాళల గుత్తి తీసుకున్నాడు. వీరిద్దరు కలిసి ప్రధాన ద్వారానికి తాళం వేసి పరార్ అయ్యారు. వారిని పట్టుకొనేందుకు పోలీసులకు ఎక్కువ సమయం పట్టలేదు. వీరిద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
సెప్టెంబర్ 07,
ఆదివారం 2025



# ఒకే ఒక్క అడుగు దూరంలో చరిత్ర సృష్టించడానికి అర్ష్‌దీప్ సింగ్ రెడీ..

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. భారత జట్టు తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆతిథ్య జట్టుతో ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై అందరి దృష్టి ఉంటుంది. ఎందుకంటే అతను టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఒక ముఖ్యమైన రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇప్పటికే 99 వికెట్లు తీసిన అర్ష్‌దీప్.. మరో ఒక వికెట్ సాధిస్తే, ఈ ఫార్మాట్‌లో 100 వికెట్లు తీసిన మొదటి భారతీయ బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.



**భారత టీ20ఐ వికెట్ల చార్ట్?లో..**

ప్రస్తుతం భారత టీ20ఐ వికెట్ల చార్ట్‌లో అర్ష్‌దీప్ సింగ్ తర్వాత యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో, హార్దిక్ పాండ్యా (94), జస్ప్రీత్ బుమ్రా (89) ఉన్నారు. మూడు అంకెల మార్క్‌ను చేరుకోవడం ద్వారా అర్ష్‌దీప్.. భారత బౌలింగ్ చార్ట్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంటాడు. ఈ లెఫ్ట్ హ్యాండ్ ఫాస్ట్ బౌలర్‌కు మరో అరుదైన రికార్డు సాధించే అవకాశం కూడా ఉంది. ఈ ఆసియా కప్‌లో అతను 100 వికెట్ల మార్క్‌ను చేరుకుంటే, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అత్యంత వేగవంతమైన పేసర్‌గా నిలుస్తాడు. ప్రపంచవ్యాప్తంగా రషీద్ ఖాన్ (అఫ్గానిస్థాన్), సందీప్ లమిచానే (నేపాల్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే అతని కంటే ముందు ఈ ఘనత సాధించారు. అర్ష్‌దీప్ ఈ ఘనత సాధించిన నాల్గవ ఫాస్ట్ బౌలర్‌గా నిలుస్తాడు.

**టీమ్ ఇండియాకు కీలకమైన ఆటగాడు..**

అర్ష్‌దీప్ అరంగేట్రం చేసినప్పటి నుంచి, అతను ముఖ్యమైన సందర్భాలలో టీమ్ ఇండియాకు ప్రధాన బౌలర్‌గా నిలిచాడు. అతను ఆడిన 63 టీ20ఐ మ్యాచ్‌లలో 18.3 సగటుతో 99 వికెట్లు తీసుకున్నాడు. మ్యాచ్ ఆరంభంలో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగల అతని కెపాసిటీ అతన్ని భారత జట్టుకు చాలా ముఖ్యమైన ఆస్తిగా మార్చింది. ఈ ఆసియా కప్‌లో ముఖ్యంగా సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో జరిగే బ్లాక్‌బస్టర్ మ్యాచ్ వంటి హై-ప్రెజర్ మ్యాచ్‌లు ఉండనున్నాయి. అర్ష్‌దీప్ చరిత్ర సృష్టించి భారత క్రికెట్‌కు మరో అద్భుతమైన అధ్యాయాన్ని జోడిస్తాడేమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

**ఆసియా కప్ 2025 కోసం భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రానా, రింకు సింగ్. స్టాండ్?బైలు: యశస్వి జైస్వాల్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్.

# కేవలం 17 పరుగుల దూరంలో.. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డు

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభమవుతుంది. టీమిండియా సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అరుదైన రికార్డును నెలకొల్పడానికి సిద్ధంగా ఉన్నాడు. కేవలం 17 పరుగుల దూరంలోనే హార్దిక్.. చరిత్రలో తన పేరు లిఖించుకోనున్నాడు.



**హార్దిక్ పాండ్యాకు అరుదైన అవకాశం..**

ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో హార్దిక్ ఇప్పటివరకు 83 పరుగులు చేసి, 11 వికెట్లు తీసుకున్నాడు. మరో 17 పరుగులు చేస్తే, ఈ ఫార్మాట్‌లో 100 పరుగులు, 10o వికెట్లు సాధించిన మొదటి ఆటగాడిగా హార్దిక్ నిలుస్తాడు. సీనియర్ ఆటగాడిగా, బ్యాట్, బాల్‌తో హార్దిక్ పాత్ర టీమిండియా టైటిల్ డిఫెన్స్‌లో చాలా కీలకం. జట్టు సమతూల్యతకు అతను చాలా ముఖ్యమైన ఆటగాడు. అతని ప్రదర్శనపై అభిమానులు కూడా నిఘా ఉంచారు.

**భారత్ - పాకిస్థాన్ మధ్య హై-ఓల్టేజ్ మ్యాచ్..**

భారత జట్టు రెండవ గ్రూప్ మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత భారత్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. రెండు మ్యాచ్‌లు గెలిస్తే సూపర్ ఫోర్ బెర్త్‌ను ఖరారు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకుండా సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో ఉన్న భారత జట్టు, ఈ టోర్నమెంట్‌లో తమ ప్రస్థానాన్ని అద్భుతంగా ప్రారంభించాలని చూస్తుంది.

**కెప్టెన్సీ కోల్పోయినా.. సైలెంట్?గా హార్దిక్**

ఒకప్పుడు రోహిత్ శర్మకు వారసుడిగా భావించిన హార్దిక్ పాండ్యా ఇప్పుడు భారత నాయకత్వ బృందంలో లేడు. ఆసియా కప్‌కు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా, శుభమన్ గిల్ డిప్యూటీగా వ్యవహరిస్తున్నారు. వైస్ కెప్టెన్సీని కోల్పోయినప్పటికీ, హార్దిక్ ఈ విషయంపై మౌనంగా ఉండి తన ఆటపై దృష్టి పెట్టాడు. అతను ఆడిన 114 టీ20లలో 141.67 స్ట్రైక్ రేట్‌తో 1812 పరుగులు చేసి, 94 వికెట్లు తీసుకున్నాడు. అతని ఉనికి ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు విజయానికి చాలా ముఖ్యం.

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ అయిన హార్దిక్, గురువారం సాయంత్రం దుబాయ్ చేరుకున్నాడు. శుక్రవారం నుంచి ఈ టోర్నమెంట్ కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. హార్దిక్ పాండ్యా ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో న్యూజిలాండ్‌పై భారత జట్టు గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కూడా రాణించాడు. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్‌ను క్వాలిఫైయర్ 2 వరకు నడిపించాడు.

# మానిప్యులేట్ చేసిందా.. ఐపీఎల్‌లో ప్రీతి జింటా మోసం..

## కుండబద్ధలు కొట్టిన స్టార్ ప్లేయర్



**పంజాబ్ కింగ్స్ మాజీ ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ, 2017లో ప్రీతి జింటా ఒక మ్యాచ్ ఫలితాన్ని ఎలా ప్రభావితం చేసిందో వెల్లడించాడు. ఆమె ఆటగాడు అక్షర్ పటేల్‌కు బదులుగా తనకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఇవ్వమని బ్రాడ్‌కాస్టర్ రవి శాస్త్రిని ఒప్పించిందని సందీప్ తెలిపాడు.**

పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా తరచుగా ఐపీఎల్‌లో కనిపిస్తుంటారు. అయితే, పంజాబ్ కింగ్స్ మాజీ పేసర్ సందీప్ శర్మ ఒక సంచలన విషయాన్ని వెల్లడించారు. 2017లో ఆమె తన ప్రదర్శనకు ఎలా ప్రాముఖ్యత ఇచ్చిందో చెప్పాడు. అప్పుడు ఆమె బ్రాడ్‌కాస్టర్ రవి శాస్త్రి ని ఒప్పించి, నిజానికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు అర్హుడైన అక్షర్ పటేల్‌కు కాకుండా తనకు ఆ అవార్డును ఇప్పించిందని చెప్పాడు. ఐపీఎల్‌లో గత కొన్నేళ్లుగా చాలా వివాదాస్పద సంఘటనలు జరిగాయి. అలాంటి ఒక సంఘటన ఇప్పుడు పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటాపై ఆరోపణలకు దారితీసింది. పంజాబ్ కింగ్స్ మాజీ పేసర్, ఇప్పుడు రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న సందీప్ శర్మ ఇటీవల క్రిక్‌ట్రాకర్ చాట్ షోలో ఈ విషయాన్ని వెల్లడించాడు.

ఈ సంఘటన 2017 నాటిది. అది ఐపీఎల్ సీజన్ 43వ మ్యాచ్. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్?లో కింగ్స్ జట్టు కేవలం 138 పరుగులు మాత్రమే చేయగలిగింది. అక్షర్ పటేల్ 17 బంతుల్లో 38 పరుగులు చేసి జట్టుకు కీలకమైన స్కోరు అందించాడు. ఆ మ్యాచ్?లో అక్షర్ రెండు వికెట్లు కూడా తీశాడు. అతని ఆల్ రౌండర్ ప్రతిభకు గాను అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇవ్వాలని మొదట నిర్ణయించారు. కానీ, ఆ సమయంలో ప్రీతి జింటా కలుగజేసుకుని, అవార్డును సందీప్‌కు ఇవ్వాలని బ్రాడ్‌కాస్టర్‌ను కోరింది. రవి శాస్త్రి కూడా ఆమె ప్రతిపాదనను అంగీకరించి, ఆ మ్యాచ్?లో మూడు ముఖ్యమైన వికెట్లు తీసిన సందీప్ శర్మకు ఆ అవార్డును ఇచ్చాడు. సందీప్ శర్మ చెప్పిన దాని ప్రకారం.. మేము బెంగళూరులో ఆర్‌సీబీతో ఆడుతున్నప్పుడు.. నేను మూడు వికెట్లు తీశాను. అవి విరాట్ కోహ్లీ, ఏబీ డీవిలియర్స్, క్రిస్ గేల్ వికెట్లు. నిజానికి, ఆ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అక్షర్ పటేల్‌కు దక్కాలి. అతను కూడా రెండు వికెట్లు తీశాడు. చివరి ఓవర్‌లో అతను 25 పరుగులు చేశాడు. కానీ, ప్రీతి జింటా అక్కడే ఉండి రవి శాస్త్రికి.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సందీప్‌కు ఇవ్వమని చెప్పారు. ఎందుకంటే, అతను మూడు ముఖ్యమైన వికెట్లు తీశాడు. నిజంగా, వారు నాకు ఆ అవార్డు ఇచ్చారు. నేను వెళ్లి ఆ అవార్డును అక్షర్‌కు ఇచ్చాను. కానీ అతను ఆ మూడు వికెట్లు చాలా ముఖ్యమైనవి, లేకపోతే 138 పరుగులను కాపాడలేమని చెప్పాడు" అని సందీప్ తెలిపాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఈ ప్రయాణంలో ప్రీతి జింటా చాలా సంతోషంగా కనిపించింది. కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టును అద్భుతంగా నడిపించారు. ప్రీతి జింటా కూడా ఆటగాళ్ల వేలంలో పాల్గొని జట్టును బలోపేతం చేసింది. అయితే, పంజాబ్ కింగ్స్‌కు ఇప్పటికీ వారి మొదటి ఐపీఎల్ టైటిల్ కోసం ఎదురుచూపులు తప్పలేదు.

# హార్దిక్, కృనాల్ పాండ్యా ఆ కోచ్‌కు కోట్లు ఇచ్చారా..

**క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా.. తమ చిన్ననాటి కోచ్ జితేంద్ర సింగ్?కు ఏళ్ల తరబడి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ విషయం స్వయంగా కోచ్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. పాండ్యా సోదరులు తన కుటుంబానికి చాలా సహాయం చేశారని చెప్పారు.**

క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కృనాల్ పాండ్యా.. తమ చిన్ననాటి కోచ్ జితేంద్ర సింగ్?కు ఏళ్ల తరబడి ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఈ విషయం స్వయంగా కోచ్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. 2018లో తన మొదటి సోదరి పెళ్లికి వారు సహాయం చేశారని, అలాగే 2024 ఫిబ్రవరిలో తన రెండో సోదరి పెళ్లికి కారు కోసం రూ.20 లక్షలతో పాటు ఇతర బహుమతులు కూడా ఇచ్చారని సింగ్ తెలిపారు. మైదానంలో దూకుడుగా ఉండే ఈ ఇద్దరు క్రికెటర్లు, మైదానం వెలుపల మాత్రం చాలా వినయంగా, కృతజ్ఞతతో ఉంటారు. తమ కెరీర్?కు మార్గనిర్దేశం చేసినవారికి, సహాయం చేసినవారికి కృతజ్ఞత చూపించడంలో ఈ ఇద్దరూ ముందు ఉంటారు. టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడిన జితేంద్ర సింగ్.. హార్దిక్, కృనాల్ పాండ్యా నిరంతరం తనకు సహాయం చేశారని తెలిపారు. తన చెల్లెళ్ల పెళ్లిళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగాయని చెప్పారు. "2018లో నా మొదటి చెల్లి పెళ్లి సజావుగా జరిగేందుకు హార్దిక్, కృనాల్ ఆర్థికంగా సహాయం చేశారు. అంతేకాకుండా, 2024 ఫిబ్రవరిలో నా రెండో చెల్లి పెళ్లికి కారు కొనుగోలు చేయడానికి రూ.20 లక్షలు, ఇతర బహుమతులను కూడా ఇచ్చారు" అని జితేంద్ర సింగ్ చెప్పారు. "మీ చెల్లి నా చెల్లి. పెళ్లి ఎప్పుడు ఫిక్స్ అయితే అప్పుడు చెప్పండి. కంగారుపడొద్దు. అన్నీ సజావుగా జరిగేలా చూసుకోండి" అని వారు చెప్పేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. హార్దిక్, కృనాల్ చాలా ఉదారంగా, సహాయకరంగా ఉన్నారని జితేంద్ర సింగ్ చెప్పారు. ఒకసారి తన తల్లి ఆరోగ్యం బాగా లేనప్పుడు హార్దిక్ తన దగ్గర ఉన్న డబ్బు మొత్తం తీసుకొని ఆమెను బాగా చూసుకోమని చెప్పినట్లు సింగ్ తెలిపారు. అంతేకాకుండా, 2015-16లో ఆస్ట్రేలియా పర్యటన తర్వాత హార్దిక్ తనకు రూ.5-6 లక్షల విలువైన కారును బహుమతిగా ఇచ్చాడని కూడా సింగ్ చెప్పారు.

# మళ్లీ మొదటికొచ్చిందే.. అసలు భారత్, పాక్ మ్యాచ్ ఉంటుందా ? క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ

**ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఈ మ్యాచ్ గురించి చాలా సందేహాలు తలెత్తాయి. అయితే, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇప్పుడు పరిస్థితిని స్పష్టం చేశారు.**

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభం కానుంది. ఈసారి కూడా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఈ మ్యాచ్ గురించి చాలా సందేహాలు తలెత్తాయి. అయితే, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఇప్పుడు పరిస్థితిని స్పష్టం చేశారు. భారత్-పాక్ మ్యాచ్ విషయంలో బీసీసీఐ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తుందని, ఈ విషయంలో బోర్డుకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన అన్నారు.

**భారత్-పాక్ మ్యాచ్ పై బీసీసీఐ వైఖరి**

పీటీఐ వీడియోకి ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సైకియా మాట్లాడుతూ.. 'పాకిస్థాన్‌తో మ్యాచ్ విషయంలో బీసీసీఐ వైఖరి చాలా స్పష్టంగా ఉంది. మేము కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు ఇస్తున్నాం. భారత ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించింది. ఆ విధానాన్ని మేము పాటించాలి. ప్రభుత్వం రూపొందించిన విధానాన్ని అనుసరించడంలో మాకు ఎలాంటి ఇబ్బంది లేదు' అని అన్నారు.

**శుభమన్ గిల్ కెప్టెన్సీపై స్పందన లేదు**

ఇంటర్వ్యూ సందర్భంగా శుభమన్ గిల్‌కు మూడు ఫార్మాట్‌లలో కెప్టెన్సీ ఇచ్చే అవకాశం ఉందా అని అడిగినప్పుడు, ఆయన ఈ విషయంలో వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. సైకియా మాట్లాడుతూ.. 'ఇది సరైన సమయం కాదు. ఏ ఆటగాడి భవిష్యత్తు గురించి తొందరపడి ప్రకటనలు చేయకూడదు' అని అన్నారు.

**మహిళా ప్రపంచ కప్ పై ఆశలు**



సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంకలో మహిళా వన్డే ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ పెద్ద టోర్నమెంట్‌కు ముందు సైకియా ఆతిథ్య భారత మహిళా జట్టుపై నమ్మకం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా టీమ్ ఇండియా అద్భుతంగా ఆడుతోందని ఆయన అన్నారు. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో కూడా మహిళా జట్టు ప్రదర్శన బలంగా ఉందని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో ఆటగాళ్ళు నిరంతరం ప్రాక్టీస్ చేస్తున్నారని, గత 6-7 నెలలుగా తయారీపై పూర్తి దృష్టి పెట్టారని సైకియా చెప్పారు.

**టికెట్ ధర రూ.100కి తగ్గింపు**

మహిళా ప్రపంచ కప్ కోసం బీసీసీఐ ఒక ప్రత్యేక చర్య తీసుకుంది. ఎక్కువ మంది ప్రేక్షకులు స్టేడియాలకు వచ్చి మహిళా క్రికెట్‌కు మద్దతు ఇవ్వడానికి, టోర్నమెంట్ టికెట్ ధరను కేవలం రూ.100 కి తగ్గించారు. మహిళా క్రికెట్‌ను మరింత పాపులర్ చేయడమే దీని ఉద్దేశమని సైకియా అన్నారు.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# అబ్బా.. అతిలోక సుందరిని తలపిస్తున్న నభా నటేష్..



సినిమా ఇండస్ట్రీకి వచ్చిన అతి తక్కువ సమయంలో మంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్లలో నభా నటేష్ కూడా ఒకరు.. ఈ హీరోయిన్ తన అమాయకపు చూపులతో.. అందాలతో సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ ని పెంచుకుంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన ఫోటోస్ చూస్తే కుర్రకారు మతి పోవాల్సిందే. పసుపు రంగు చీరలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి. ఈ ఫొటోస్ షేర్ చేసిన కొద్ది క్షణాల్లోనే వేలల్లో లైకులు, వందల్లో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అలా తాజాగా అతిలోక సుందరిని తలపిస్తూ.. పసుపు రంగు చీరలో ఉన్న నభా నటేష్ ఫొటోస్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి.. ఎల్లో కలర్ నెట్టెడ్ ఫ్యాబ్రిక్ తో ఉన్న శారీని కట్టుకున్న నభా నటేష్.. స్లీవ్ లెస్ బ్లౌజ్ లో ఉబికి వస్తున్న పరువాలతో కుర్రకారుకి మత్తెక్కిస్తోంది.. ఈ ఫోటోలు చూసిన చాలామంది నెటిజన్లు, ఆమె అభిమానులు ఫైర్ ఎమోజిని షేర్ చేస్తూ చాలా హాట్ గా ఉన్నావంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి కొంతమందేమో నువ్వు ఎలా రెడీ అయినా సరే బుట్ట బొమ్మవే.. రోజురోజుకీ నీపై అభిమానం పెరిగిపోతుందని, ఇంకొంతమందేమో ఈ చీరకట్టులో నిన్ను చూస్తే చెమటలు పట్టేస్తున్నాయ్ అంటూ ఇలా ఎవరి స్టైల్ లో వాళ్లు కామెంట్స్ పెడుతున్నారు.. నభా నటేష్ కెరియర్ విషయానికి వస్తే.. 2015లో కన్నడ ఇండస్ట్రీ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి నభా నటేష్ కన్నడలో రెండు మూడు సినిమాలు చేసి, ఆ తర్వాత సుధీర్ బాబు హీరోగా చేసిన 'నన్ను దోచుకుందువటే' అనే సినిమాతో టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత రవిబాబు డైరెక్షన్లో వచ్చిన ఫాంటసీ కామెడీ 'అదుగో' మూవీలో కూడా నటించింది. కానీ ఈ రెండు సినిమాలు నభా నటేష్ కి కలిసి రాలేదు. ఇక పూరీ జగన్నాధ్ డైరెక్షన్లో రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఇస్మార్ట్ శంకర్ మూవీతో నభా నటేష్ దశ తిరిగిపోయింది. ఈ సినిమా హిట్ తో నభా నటేష్ కి వరుస ఆఫర్స్ వచ్చాయి. అలా డిస్కో రాజా, సోలో బతికే సో బెటర్ వంటి సినిమాలు చేసింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ నిఖిల్ హీరోగా చేస్తున్న పాన్ ఇండియా మూవీ 'స్వయంభు' లో హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే అభిషేక్ నామా డైరెక్షన్లో వస్తున్న 'నాగబంధం' మూవీలో కూడా నటిస్తోంది. అలా వరుస సినిమాలు చేస్తూనే సోషల్ మీడియాలో హాట్ ఫొటోస్ షేర్ చేస్తూ ఫాలోవర్స్ ని పెంచుకునే పనిలో పడింది ఈ ముద్దుగుమ్మ.

# వైభవంగా సైమా 2025 అవార్డ్స్




ఉత్తమ నటి - రష్మిక మందన్నా (పుష్ప2)
ఉత్తమ దర్శకుడు - సుకుమార్ (పుష్ప2)
ఉత్తమ నటుడు (క్రిటిక్స్) - తేజ సజ్జా (హనుమాన్)
ఉత్తమ నటి (క్రిటిక్స్) - మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు (క్రిటిక్స్) - ప్రశాంత్ వర్మ (హనుమాన్)
ఉత్తమ సహాయ నటుడు
ఉత్తమ విలన్ - కమల్ హాసన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ పరిచయ నటి - భాగ్యశ్రీ బోర్సే (మిస్టర్ బచ్చన్)
ఉత్తమ పరిచయ నటుడు - సందీప్ సరోజ్
ఉత్తమ పరిచయ దర్శకుడు - నంద కిషోర్ యేమని
ఉత్తమ కొత్త నిర్మాత - నిహారిక కొణిదెల (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ - రత్నవేలు (దేవర)
ఉత్తమ హాస్యనటుడు - సత్య (మత్తు వదలరా 2)
ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా - అశ్వినీదత్ (వైజయంతీ మూవీస్)

దుబాయ్ : ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) 2025 వేడుక దుబాయ్ వేదికగా అంగరంగ వైభవంగా జరిగింది. తొలి రోజు కన్నడ, తెలుగు మూవీల్లో ప్రతిభ కనపరిచిన సినీ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. 2024లో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, చిత్రాలకు అవార్డులు అందించారు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన సైన్స్ ఫిక్షన్ మూవీ కల్కి 2898 ఏడీ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక మంధాన, ఉత్తమ దర్శకుడిగా సుకుమార్ అవార్డులు సొంతం చేసుకున్నారు.

**సైమా 2025 అవార్డులు (తెలుగు) శౌ**

ఉత్తమ చిత్రం - కల్కి 2898 ఏడీ
ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప2)
అమితాబ్ బచ్చన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ సహాయ నటి - అన్నే బెన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ సంగీత దర్శకుడు - దేవి శ్రీ ప్రసాద్ (పుష్ప2)
ఉత్తమ గీతరచయిత - రామ్ జోగయ్య శాస్త్రి (చుట్టమల్లే)
ఉత్తమ గాయకుడు - శంకర్ బాబు కందుకూరి
ఉత్తమ గాయని - శిల్పా రావు (చుట్టమల్లే)





# ఓటీటీలోకి 'సు ఫ్రమ్ సో'

కన్నడలో సూపర్ హిట్‌గా నిలిచి తెలుగులోనూ విడుదలై విజయాన్ని సొంతం చేసుకుంది 'సు ఫ్రమ్ సో'. ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని సినీ ప్రియులు వేచి చూశారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ సెప్టెంబర్ 9 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా స్ట్రీమింగ్ కానుంది  కొన్ని రోజులుగా ఓటీటీలో విడుదల పై ఎన్నో వార్తలు వచ్చినప్పటికీ ఇప్పుడు జియో హాట్‌స్టార్ అధికారికంగా వివరాలు ప్రకటించింది. జేపీ తుమినాడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేసింది.  కథేంటంటే: కర్ణాటకలోని ధర్మస్థలి ప్రాంత సమీపంలో ఉన్న ఓ ఊరిలో జరిగే కథ ఇది. ఆ ఊళ్లో ఉండే అశోక్ (జె.పి. తుమినాడ్) ఓ పెళ్లి నుంచి తిరిగి వెళ్తూ.. తాను ప్రేమించిన అమ్మాయి ఇంటి దగ్గర ఆగుతాడు. సరిగ్గా అప్పుడే ఆ ఇంటి బాత్రూంలో నుంచి ఆ అమ్మాయి మాట వినిపించడంతో దొంగతనంగా ఆమెను చూసే ప్రయత్నం చేస్తాడు. అయితే, అశోక్‌ను గమనించిన ఇద్దరు వ్యక్తులు అతడిని పట్టుకోగా.. తనకు దయ్యం పట్టినట్లు డ్రామా ఆడి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. కానీ, తెల్లవారే సరికి అశోక్‌కు దయ్యం పట్టిందన్న విషయం ఊళ్లో వైరలైపోతుంది. అతనిలో ఉన్న ఆ దయ్యాన్ని వదిలించేందుకు ఊరి పెద్ద రవన్న (షానిల్ గౌతమ్) సిటీ నుంచి కరుణాజీ స్వామీజీ (రాజ్ బి శెట్టి)ని తీసుకొస్తాడు. నిజంగానే అశోక్‌ని దయ్యం ఆవహించిందా దాన్ని కరుణాజీ వదిలించాడా దయ్యం పట్టినట్లు చేసిన హంగామా వల్ల ఊరంతా ఎలా ఇబ్బంది పడింది అన్నదే కథ.

# మిరాయ్' నుండి 'అంగమబలి'..

తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన 'మిరాయ్' నుండి తాజాగా జగపతిబాబు పోస్టర్ విడుదలచేశారు. ఈ సినిమాలో ఆయన పాత్ర పేరు 'అంగమ బలి'గా ఉండనుంది. ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. రితికా నాయక్, శ్రీయా శరణ్, జయరాం వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గౌరహరి సంగీతం అందించగా, పీపుల్ మీడియా సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. సెప్టెంబరు 12న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రాన్ని కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ నుండి యు/ఎ పొందింది.



# బాలీవుడ్ సినీనటుడు ఆశిష్ కన్నుమూత



ముంబయి : ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు ఆశిష్ వారంగ్ (55) మరణించారు. హిందీలో దృశ్యం, సూర్యవంశి వంటి హిట్ చిత్రాల్లో నటించిన ఆయన శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆశిష్ మరణ వార్త తెలిసి దర్శకనిర్మాత అరిణ్ పాల్ సోషల్ మీడియా వేదికగా సినీనటుడి మృతి పట్ల సంతాపం ప్రకటించారు. హిందీతో పాటు మరాఠీ, దక్షిణాది చిత్రాల్లోనూ ఆశిష్ నటించారు. ఆయన మృతి పట్ల పలువురు బాలీవుడ్ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. సినీనటుడు అక్షయ్ కుమార్ సోషల్ మీడియాలో స్పందిస్తూ %ొ% " ఆశిష్ చనిపోయారని తెలిసి షాకయ్యాను. ఆయనతో కలిసి పనిచేసే అదృష్టం నాకు లభించినందుకు గర్వంగా ఉంది. ఆయన మృదుస్వభావి, కళపట్ల అంకితభావంతో మెదిలేవాడు. ప్రతి సీన్‌లోనూ ప్రాణం పెట్టి యాక్ట్ చేసేవాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను " అని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారు. కాగా ఆశిష్.. అక్షయ్ కుమార్ 'సూర్యవంశీ', అజయ్ దేవ్‌గణ్ ' దృశ్యం' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. రాణి ముఖర్జీ 'మర్దానీ' సినిమాలోనూ తన నటనతో ఆకట్టుకున్నారు. హిందీలోనే కాకుండా మరాఠీ చిత్రాల్లోనూ నటించి మెప్పించారు.

# సూర్య సినిమాలో సీనియర్ హీరోయిన్.. ఫుల్ ఖుష్ అవుతున్న ఫ్యాన్



కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన రెట్రో చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రంలో స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో నటిస్తుండగా, పూజా హెగ్డే హీరోయిన్ గా చేస్తుంది. ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ తర్వాత, సూర్య తన 45 చిత్రంలో నటిస్తున్నాడు. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం షుటింగ్ చివరి దశలో ఉంది. ఈ షుటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో సూర్యకు జోడీగా త్రిష నటిస్తుంది. సూర్య, త్రిష ఇద్దరూ ఈ లో న్యాయవాదులుగా కనిపించనున్నారు. ఆసక్తికర కథతో ఆర్జే బాలాజీ ఈ కు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ తర్వాత సూర్య తమిళ చిత్రం వాడివాసల్ లో నటించనున్నాడని తెలిసిందే. వీటితో పాటు లక్కీ భాస్కర్, సార్ లాంటి బ్లాక్ బస్టర్ లకు దర్శకత్వం వహించిన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి డైరెక్షన్లో కూడా ఓ చేయనున్నారు సూర్య. ఈ కు సంబంధించిన ప్రకటనలు త్వరలో వెలువడతాయని కూడా చెబుతున్నారు. ఇప్పటికే ఈ గురించి కొలువుడ్ లో ఆసక్తికర టాక్ నడుస్తుంది. ఇంకా అనౌన్స్ కానీ ఈ లో నటించే హీరోయిన్ గురించి కూడా ఇప్పుడు టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో నటి మమిత బైజు కూడా ఒక ప్రధాన పాత్రలో నటించనుంది. వీరిద్దరూ గతంలో దర్శకుడు బాలా దర్శకత్వం వహించిన వనంగాన్ చిత్రంలో నటించారు. కానీ ఆ నుంచి అనివార్యకారణాల వల్ల సూర్య, మమిత ఇద్దరూ తప్పుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సూర్య లో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఆమె ఎవరో కాదు సూర్య సతీమణి జ్యోతిక.. ఇప్పుడు ఇదే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ లో సూర్య, జ్యోతిక కలిసి నటిస్తున్నారని చక్కర్లు కొడుతున్నాయి. మరి ఈవార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది. సూర్య, జ్యోతిక కలిసి నటించనున్నారని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వివి వినాయక్ చేతుల మీదుగా 'విద్రోహి' పాట విడుదల

రవి ప్రకాష్, శివ కుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'విద్రోహి'. వివిఎస్ వి దర్శకుడు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రాన్ని విజ్జన వెంకట సుబ్రహ్మణ్యం నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్ రిలీజ్ కాగా ఇప్పుడు తొలి సాంగ్ రిలీజ్ చేశారు. ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ దీన్ని లాంచ్ చేశారు. ఈ మధ్యే మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ?సాంగ్ విడుదల అనంతరం వినాయక్ మాట్లాడుతూ.. 'విద్రోహి ఫస్ట్ లుక్ చూశాను. అలాగే ఈ కథ గురించి కూడా విన్నాను. చాలా మంచి కథ. ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని అనుకుంటున్నా. నేను విడుదల చేసిన సాంగ్ కూడా చాలా బాగుంది. దర్శక నిర్మాతలకు ఆల్ ది బెస్ట్. ఇందులో పోలీస్ ఆఫీసర్‌గా చేసిన రవి ప్రకాష్ నాకు ఎప్పటి నుంచో తెలుసు. మంచి ఆర్టిస్ట్. ఈ సినిమా, టీమ్ అందరికీ మంచి సక్సెస్‌ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339